రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## గ్రామాల సమస్యలు పరిష్కరించేందుకే శుభోదయం



గ్రామంలోని సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

**శంకర్‌పల్లి, నవంబర్ 19, ప్రభాతవార్త :** శుభోదయం కార్యక్రమంలో భాగంగా శంకర్‌పల్లి మండలం రావులపల్లి గ్రామంలో శనివారం గడపగడపకు తిరిగి ప్రజల సమస్యలను ఎమ్మెల్యే కాలె యాదయ్య తెలుసుకున్నారు. సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని ఎమ్మెల్యే చెప్పారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ గోవిందమ్మగోపాల్‌రెడ్డి, సర్పంచ్ పావనిహన్మంత్‌రెడ్డి, ఎంపీటీసీ దయాకర్‌రెడ్డి, సొసైటి చైర్మెన్ బద్దం శశిధర్‌రెడ్డి, మండల మున్సిపాలిటీ అధ్యక్షులు గోపాల్, వాసుదేవ్‌కన్నా, టీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## మేకగూడలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



మేకగూడలో వరికొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

**నందిగామ నవంబర్19,ప్రభాతవార్త :** నందిగామ మండలం మేకగూడ గ్రామంలో శనివారం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ కంకంటి మంజులారెడ్డి ఆధ్వర్యంలో షాద్‌నగర్ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ వరి కోనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...సిఎం కెసిఆర్ సర్కారు రైతు సంక్షేమానికి పెద్దపీట వేసిందన్నారు.రైతన్నలు బాగుంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందనే ఆలోచనతోనే తెలంగాణ సర్కారు దేశంలో ఎక్కడ లేని విధంగా రైతు సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు.ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్,సింగిల్ విండో వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,ఎంపిటిసి రమావత్ రాజు నాయక్,టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పద్మారెడ్డి,రంగాపూర్ సర్పంచ్ రమేష్ గౌడ్,డైరెక్టర్లు,నాయకులు కల్వకోలు శేఖర్ గౌడ్,మేకం రాజు,సీఈఓ వినయ్‌కుమార్, ఎండి అజీమ్,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# నర్సరీ పనులు పకడ్బందీగా నిర్వహించాలి

### -అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ



**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** నర్సరీల నిర్వహణ పకడ్బందీగా నిర్వహించి, హరితహారంకు అవసరమైన నాణ్యమైన మొక్కలు అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ సంబంధిత అధికారులు సూచించారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో హరితహారం నర్సరీల నిర్వహణపై అవగాహన,ఎన్ఆర్ఇజిఎస్ పనులు,పల్లె ప్రగతి వనాలు,బృహత్ పల్లె ప్రకృతి వనాలు,తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణాల పనుల పురోగతిపై మండల స్పెషల్ ఆఫీసర్లు,ఎంపిడివోలు,ఎంపి ఓలు, ఎపివోలతో మండలాల వారీగా సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ...ఈసారి హరితహారంకు అవసరమైన మొక్కలను అందించేందుకు ప్రతి గ్రామపంచాయతీలో నర్సరీల నిర్వహణ పటిష్టంగా చేపట్టాలని అన్నారు. అవసరమైన నాణ్యమైన విత్తనాలను స్థానికంగా సేకరించి విత్తాలన్నారు.మంచి రకం ప్లాస్టిక్ బ్యాగ్‌లను వినియోగించి అందులో ఎర్ర,నల్ల మట్టి మిక్స్ చేసి నింపాలని సూచించారు.మట్టిలో ఒక ఇంచు లేదా సగం ఇంచు కంటే ఎక్కువ లోపలకు విత్తనాలను విత్తకూడదని అన్నారు.ప్రతి నర్సరీలో ప్రైమరీ బెడ్లు ఏర్పాటు చేసుకుని మొక్కలు పెంచాలన్నారు.ప్లాస్టిక్ బ్యాగులలో విత్తిన మొక్కలు మొలకెత్తని స్థానంలో ప్రైమరీ బెడ్లలో పెంచిన మొక్కలను అట్టి స్థానంలో రీప్లేస్ చేయుటకు వీలు పడుతుందని అన్నారు.వేసవి కాలంలో అన్ని నర్సరీలలో మొక్కలకు ప్రతి రోజు రెండు సార్లు ఉదయం 10 : 00 గంటలకు ముందు,సాయంత్రం 4 గంటల తర్వాత నీరు పట్టాలని అన్నారు. మొక్కలకు జీవామృతం వాడినట్లయితే మొక్కలు ఏపుగా పెరుగుతాయని తెలిపారు.నర్సరీలను విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని డిఆర్‌డిఓ ,డిఎఫ్ఓలకు సూచించారు.ఈ నెల 25వరకు గ్రామ పంచాయతీల వారీగా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసి అందజేయాలని అన్నారు.ప్రైవేటు స్థలాలలో నిర్వహిస్తున్న నర్సరీలను వెంటనే అనువైన ప్రభుత్వ భూములలో మార్చాలని సూచించారు.ఈ నెల 25 వరకు మట్టి సేకరణ బ్యాక్ ఫిల్లింగ్ పనులు పూర్తి చేయాలని అన్నారు.తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణాలను పూర్తి చేసేందుకు అధికారులు దృష్టి సారించాలని అన్నారు.ఎంపిడివోలు ,తహాసీల్దారులు సమిష్టిగా పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని సూచించారు.పల్లె ప్రకృతి వనాలు,బృహత్ పల్లె ప్రకృతి వనాలను,ప్రభుత్వ చేపడుతున్న పనులను వేగవంతంగా చేపట్టి పూర్తి చేయాలని అన్నారు.అంతకుముందు అటవీశాఖ ఆధ్వర్యంలో నర్సరీల నిర్వహణపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో డిఆర్‌డిఓ కృష్ణన్,డిఎఫ్ఓ వెంకటేశ్వర్ రెడ్డి,జిల్లా పరిషత్ సీఈఓ జానకి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి : డీఈవో



పాఠశాలను సందర్శించిన డీఈవో విజయకుమారి

**మేడ్చల్, నవంబర్ 19. ప్రభాతవార్త ః** గ్రంథాలయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని తమ ప్రతిభ పాటవాలను మెరుగుపర్చుకోవాలని మేడ్చల్ జిల్లా విద్యాధికారి విజయకుమారి అన్నారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని అత్వెల్లిలో గల నారెడ్డి నందారెడ్డి సునందారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను డీఈవో సందర్శించి, ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాస రచన. డ్రాయింగ్ పోటీలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠ్యాంశాల పుస్త కాలతో పాటు విద్యార్థులు చరిత్ర, మేదావువు, వివరాల గురించి తెలుసుకోవడానికి, పోటీ పరీక్షల సన్మద్ధం కోసం లైబ్రరీలోని పుస్తకాలను చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామారావు, ఉపాధ్యాయులు నవీన్, వసీమ్, మహేష్, స్వరూప. ఉమాభారతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థినులు భద్రతపై అవగాహన ఉండాలి

-అపరిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలి

-అసిస్టెంట్ ప్రాజెక్ట్ అధికారి అనిత సూచన



చేవెళ్లలోని కెజిబివి పాఠశాలలో బాలికలకు అవగాహన కల్పిస్తున్న అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ అనిత

**చేవెళ్ళ,నవంబర్ 19,ప్రభాతవార్త**

విద్యార్థినుల భద్రతపై అవగాహన కల్గి ఉండాలని అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ అనిత సూచించారు.శనివారం చేవెళ్ల మండల కేంద్రంలోని కెజిబివి పాఠశాలలో బాలికల భద్రత రక్షణ గుడ్ అండ్ బ్యాడ్ టచ్‌పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్బంగా అసిస్టెంట్ ప్రాజెక్ట్ అధికారి అనిత మాట్లాడుతూ విద్యార్దినులు విద్యతో పాటు తమ భద్రతపై కూడ అవగాహన కల్గి ఉండాలన్నారు. పాఠశాలల స్దాయిలోనే మంచి చేడులపై తెలుసుకోవాలన్నారు.వ్యక్తి గతంగా బాలికలు పరిశుభ్రంగా ఉండాలన్నారు. ప్రతి రోజు పాఠశాలలకు వెల్లి విద్యతో పాటు బాలికలు ప్రతి ఒక్క విషయంను తెలుసుకోవాలన్నారు. అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. బాలికలు పురుషులకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కెజిబివి ప్రిన్సిపాల్ ప్రిన్సిపాల్ శ్వేతరెడ్డి,పాఠశాల ఉపాద్యాయులు ఎ.శ్వేత పాల్గోన్నారు.

# బాలమిత్రలో టీచర్లదే కీలక పాత్ర

### - సైబారాబాద్ పోలీస్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర



కార్యక్రమంలో ప్రసంగిస్తున్న సీపీ స్టీఫెన్ రవీంద్ర.



కార్యక్రమానికి హాజరైన ఉన్నతాధికారులు, టీచర్లు, విద్యార్థులు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, హైదరాబాద్, నవంబర్ 19, (ప్రభాతవార్త) :** చిన్నారుల భద్రతకు పెద్దపీఠ వేస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టి బాలమిత్రలో టీచర్లదే కీలక పాత్ర అని సైబారాబాద్ పోలీస్ కమీషనర్ స్టీఫెన్ రవీంద్ర అన్నారు. శనివారం గచ్చిబౌలిలోని శాంతిసరోవర్‌లోని బ్రహ్మకుమారిస్ ఆడిటోరియంలో బాలమిత్ర ప్రారంభ కార్యక్రమాన్ని మాదాపూర్ డీసీపీ శిల్పవల్లి, విమన్ అండ్ చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ డీసీపీ కవిత, డీసీపీ లావణ్య ఎన్జేపీ, ఎస్సీ ఎస్టీ జనరల్ సెక్రెటరీ కృష్ణ ఏదుల, ఎడ్యూకేషన్, డబ్ల్యూ అండ్ సీడబ్ల్యూడీ, డీసీపీయూ, ఎన్‌జీఓ, సీడబ్ల్యూసీ తదితరులతో కలిసి సైబారాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర బాలమిత్ర లోగోను ఆవిష్కరించి కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం షీ టీమ్‌లు ఏర్పాటు చేసి మహిళలు, చిన్నారుల భద్రతకు పెద్దపీట వేసిందని, బాలమిత్ర లో టీచర్లదే కీలక పాత్ర అని ఆయన పేర్కొన్నారు. సైబారాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో 2019 ఫిబ్రవరి 15న బాలమిత్ర కార్యక్రమాన్ని ప్రారంభించామని ఆయన గుర్తు చేశారు. మధ్యలో కోవిడ్ మహమ్మరి కారణంగా కార్యక్రమానికి కొంత విరామం వచ్చిందని, ఇప్పుడు పున:ప్రారంభిస్తున్నామని అన్నారు. చిన్నారులు, విద్యార్థులపై ఇటీవల జరుగుతున్న ఆకృత్యాలు ఆందోళన కలిగిస్తోందన్నారు. బంజారాహిల్స్‌లోని ఓ స్కూల్‌లో చిన్నారిపై లైంగిక దాడి ఉదాంతం, శంకర్‌పల్లిలోని ఓ కళాశాలలోని ర్యాగింగ్ ఉదంతం సమాజాన్ని కొంత షాక్‌కు గురి చేసిందన్నారు. చాలా సందర్భాలలో బాధితులు మైనర్లు అయి ఉండటం వల్ల, లేదా ఇలాంటి సంఘటనలు బయటకు చెబితే కుటుంబ పరువుపోతుందని ఇంటి పెద్దలు అనుకోవడం వల్ల చాలా మంది పోలీసులకు ఫిర్యాదు చేయడానికి ముందుకు రావడం లేదన్నారు. ఇది సరికాదని బాధితులు ధైర్యంగా ముందుకు వస్తే వారి వివరాలు గోప్యంగా ఉంచడంతో పాటు చట్టప్రకారం వారికి న్యాయం చేస్తామన్నారు. 2019బాలమిత్ర కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం బాలమిత్ర ఉపాధ్యాయుల ద్వారా 58ఆర్జీలు అందాయని, అందులో 3 పోక్సో కేసులు, 16 చిన్న చిన్న కేసులు నమోదు చేసి 7 బాల్య వివాహాలను సీడబ్ల్యూసీ సహకారంతో నిలిపివేసి వారికి కౌన్సిలింగ్ ఇచ్చామన్నారు. వాటీజ్ బ్యాడ్ టచ్... వాటీజ్ గుడ్ టచ్... అనేది తెలియజేప్పడంతో పాటు పిల్లల పట్ల తల్లిదండ్రులు, పాఠశాల టీచర్లు ప్రవర్తించాల్సిన తీరుపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. బాలలపై జరుగుతున్న లైంగిక దాడులకు అడ్డుకట్ట వేసేందుకు, పోక్సో చట్టంపై విస్తృతమైన అవగాహన తీసుకురావడం, మంచి, చెడుల గూర్చి పిల్లలకు వివరిస్తూ వారిలో చైతన్యం తీసుకురావడంతో పాటు పాఠశాలల్లో బాలమిత్ర గూర్చి ప్రచారం చేస్తామన్నారు. ఇందులో భాగంగా ప్రతి పాఠశాలలో ఒక ఉద్యోగినిని ఎంపిక చేసి షీ టీమ్స్‌కు, విద్యార్థులకు మధ్య ఆమెను వారధిగా ఉండేలా అవగాహన కల్పించనున్నామన్నారు. నేరం జరిగిన తర్వాత స్పందించి, నేస్థులను శిక్షించడం కన్నా నేరం జరగక ముందే సరైన జాగ్రత్తలు తీసుకోవడమే ఉత్తమమని దీనికి శ్రీకారం చుట్టామన్నారు. ప్రివెంట, ప్రొటెక్ట్, ప్రాసిక్యూట్, రిపోర్టు, రిడ్రెస్సెల్, రిహాబిలిటేషన్, సేఫ్టీ, సెక్యూలరీ, సెల్ఫ్ ఎస్టీమ్‌ను ప్రాతిపదికగా తీసుకున్నామని తెలిపారు. బాలమిత్రలో టీచర్లదే ముఖ్య భూమికన్నారు. స్కూళ్లు, కాలేజీల యాజమాన్యాలు సీసీటీవీలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అనుమానితుల కదలికలపై పోలీసులకు సమాచారం అందించాలన్నారు. అనంతరం విమన్ అండ్ చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ డీసీపీ కవిత మాట్లాడుతూ... బాలమిత్రలు పిల్లల సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకురావలన్నారు. అలాగే స్కూళ్లలోని సమస్యలను తెలిపితే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. చిన్నారులపై పైశాచికత్వానికి పాల్పడుతున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయన్నారు. తల్లిదండ్రులిద్దరూ ఉద్యోగాలు చేయడంతో పిల్లలు వారి సమస్యలను ఎవరికీ చెప్పుకోలేక కుమిలిపోతున్నారన్నారు. లైంగిక హింసకు గురవుతునన వారిలో బాలికలతో పాటు, బాలురూ ఉంటున్నారన్నారు. అలాంటి ఆకృత్యాలను అరికట్టడానికి, బాధితులు తమ బాధలను చెప్పుకోవడానికి ఏర్పాటు చేస్తున్న వేదికే ఈ బాలమిత్ర అని అన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా డీసీడబ్ల్యూఓ మోతీ, డాక్టర్ ఫిలిప్స్, డాక్టర్ గీతా చల్లా, సీఆర్‌పీసీ యూనిసెఫ్ సీనియర్ మేనేజర్ డేవిడ్ రాజు, బచ్‌పన్ బచావో ఆందోళన స్టేట్ కో ఆర్డినేటర్ అందె వెంకటేశ్వర్లు, రంగారెడ్డి జిల్లా డీసీపీయూ దేవేంద్ర, మేడ్చల్ జిల్లా బీఆర్‌బీ కోఆర్డినేటర్ నాగమణి, మేడ్చల్ జిల్లా జీసీడీఓ హేమలత, ఎంఈఓ వెంకటయ్య, ఏసీపీలు, సీఐలు, సైబారాబాద్ పరిధిలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్లకు చెందిన టీచర్లు, విద్యార్థులు ఉన్నతాధికారులు, కౌన్సెలర్లు తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠధామాల సుందరీకరణకు కౌన్సిల్ ఆమోదం

-రోడ్ల మరమ్మతుకు నిధుల కేటాయింపు



ఘట్‌కేసర్ మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ పావనియాదవ్

**ఘట్‌కేసర్, నవంబర్ 19, ప్రభాతవార్త:** పట్టణ ప్రజలకు మెరుగైన మౌళికసదుపాయాలను కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ కౌన్సిల్ సమావేశం శనివారం చైర్‌పర్సన్ పావనియాదవ్ అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా పాలకవర్గం పట్టణంలోని నెలకొన్న సమస్యలపై చర్చించి అవసరమైన తీర్మాణాలను చేశారు. మున్సిపాలిటీలోని రోడ్ల మరమ్మత్తుకు, వైకుంఠధామాల సుందరీకరణకు సాధారణ నిధులు కేటాయించాలని కౌన్సిల్ తీర్మాణం ఆమోదించింది. అధికారులు తమకు అప్పగించిన పనులు సకాలంలో పూర్తి చేసి, ప్రజలకు త్రాగు నీరు, సిసి రోడ్లు, భూగర్భడ్రైనేజీ, విద్యుత్ తదితర సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ఈసందర్భంగా చైర్‌పర్సన్ పావని యాదవ్ మాట్లాడుతూ స్వచ్ఛ ఘట్‌కేసర్ లక్ష్యంగా అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషి చేయాలని కోరారు. మంత్రి మల్లారెడ్డి సహకారంలో మున్సిపాలిటీలో ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించి అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. ఈసమావేశంలో కమీషనర్ పి.వేమనరెడ్డి, వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, కొమ్మగోని రమాదేవి, బొక్క సంగీత, బండారి అంజనేయులు, కొమ్మిడి అనురాధ, నస్రీన్‌సుల్తానా, సల్లూరి నాగజ్యోతి, చిల్కూరి హేమలత, బర్ల శశికళ, కడుపోల్ల మల్లేశ్, మేకల పద్మారావు, షేక్‌జహంగీర్, బండారి వసంత, బత్తుల నరేశ్‌యాదవ్, బేతాల నర్సింగ్‌రావు, కుతాడి రవీందర్, మేనేజర్ ఎం. అంజిరెడ్డి, కోఆప్షన్ సభ్యులు బొక్క సరేందర్‌రెడ్డి, ఎస్‌కె.శౌకత్‌మియా, బొ ట్టు అరుణ, పల్లె అరుణ, ఏఈ నరేశ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు లక్ష్మాపూర్‌లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**శామీర్‌పేట, నవంబరు 19, ప్రభాతవార్త**

లక్ష్మాపూర్ గ్రామంలో విద్యుత్ సరఫరాకు ఆదివారం అంతరాయం ఉంటుందని వినియోగదారులు గమనించాలని అలియాబాద్ విద్యుత్ సెక్షన్ ఎఇ శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. మూడుచింతలపల్లి మండలంలోని లక్ష్మాపూర్ 33/11కెవి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని లక్ష్మాపూర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మరమ్మతు పనుల కారణంగ ఆదివారం ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఆయన తెలిపారు. లక్ష్మాపూర్ గ్రామానికి, ఎజిఎల్ సర్వీసులకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందన్నారు. వినియోగదారులు సహకరించాలని ఎఇ శ్రీనివాస్‌గౌడ్ కోరారు.

# రహదారిని డబుల్ లైన్‌గా ఎప్పుడు మారుస్తారు?

### - కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వీర్లపల్లి శంకర్
### - షాద్‌నగర్ - హాజీపల్లి రహదారి విస్తరణ కోసం కాంగ్రెస్ ధర్నా



ధర్నాలో ప్రసంగిస్తున్న వీర్లపల్లి శంకర్.

**షాద్‌నగర్, నవంబర్ 19, (ప్రభాతవార్త) :** షాద్‌నగర్‌కు కూత వేటు దూరంలో ఉన్న హాజీపల్లి గ్రామానికి డబుల్ లైన్ రహదారి లేకపోవడం విడ్డూరంగా ఉందని, నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారిని పాలకులు మార్చిపోవడం బాధకరమైన విషయమని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జీ వీర్లపల్లి శంకర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. శనివారం ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకొని ఫరూఖ్‌నగర్ మండలం హాజీపల్లి గ్రామంలో పార్టీ జెండా ఆవిష్కరణ అనంతరం ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం ఊరి ప్రజలు ఊరి సమస్యను కాంగ్రెస్ నియోజకవర్గ ఇంఛార్జీ వీర్లపల్లి శంకర్ దృష్టికి తీసుకురావడంతో వెంటనే రహదారి కోసం గ్రామ ఉప సర్పంచి సుదర్శన్ ఆధ్వర్యంలో ధర్నాకు దిగారు. ఈ సందర్బంగా పలువురు గ్రామస్థులు, మహిళలు వీర్లపల్లి శంకర్ వద్దకు వచ్చి తమ సమస్యలను వివరించుకున్నారు. ముఖ్యంగా షాద్‌నగర్ పట్టణానికి కూత వేటు దూరంలో ఉన్న హాజీపల్లి గ్రామానికి సింగిల్ రహదారి ఉండటంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని, ఇప్పటికే ఈ రహదారి వెంట ఇతర ప్రాంతాలకు వెళ్లే వారు ప్రమాదాలకు గురవుతున్నారని వీర్లపల్లి శంకర్‌కు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అధికార పార్టీ నాయకులు తమ ఆస్తులు పెంచుకోవడానికి పదవుల్లోకి వస్తున్నారు తప్ప ప్రజల సమస్యలను పట్టించుకోవడానికి రావడం లేదని ఆయన విమర్శించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇందిరాగాంధీ ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దడానికి ఎంతో కష్టపడ్డారని, ప్రతి గ్రామానికి రోడ్లు, అంతర్గత రహదారులు, ఇందిరమ్మ ఇండ్లు, బీద రైతులకు పొలాలు ఇలా అన్ని రకాలుగా కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అండగా నిలబడిందని ఆయన గుర్తు చేశారు. కేవలం షాద్‌నగర్ నుంచి హాజీపల్లి శివారు వరకే డబుల్ రహదారి లేకపోవడం విడ్డురంగా ఉందని, పాలక వర్గం పట్టించుకోకపోవడాన్ని ఆయన తప్పు పట్టారు. ఇకనైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ఈ రహదారికి డబుల్ లైన్‌గా మార్చాలని ఆయన డిమాండ్ చేశారు. రహదారి సమస్య తీర్చకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామస్థులతో కలిసి పోరాటాలు తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. అనంతరం గ్రామంలోని మహిళలతో వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ ఊరి సమస్యలు తన సమస్యలుగా భావించి మీ సమస్యలన్నింటికి ముందుండి పోరాడుతానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి జంగమ్మ, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ యాదయ్య యాదవ్, పీసీసీ సభ్యుడు బాబర్‌ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు బాలరాజు గౌడ్, కేశంపేట మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశప్ప, ఫరూఖ్‌నగర్ మండల అధ్యక్షుడు ఆశన్నగౌడ్, కొందుర్గు మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, ఐఎన్టీయూసీ రఘు, చెంది తిరుపతిరెడ్డి, నందిగామ ఎంపీటీసీ చంద్రపాల్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ అప్పి, పురుషోత్తంరెడ్డి, ఖదీర్, ముబారక్, మహేష్, లింగారెడ్డిగూడ ఆశోక్, నవీన్, శ్రీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీగణపతి రుద్రచండీ సహిత దత్తయాగ మహోత్సవం

### -పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి



.అద్రాస్‌పల్లిలో జరిగిన శ్రీశ్రీశ్రీ లక్ష్మిగణపతి రుద్ర చండి సహిత దత్తాయాగ మహోత్సవంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి,పాల్గొన్న తదితరులు



అద్రాస్‌పల్లిలో జరిగిన యాగం పూజలో పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి,తదితరులు

**శామీర్‌పేట, నవంబరు 19, ప్రభాతవార్త**

అద్రాస్‌పల్లి గ్రామ పరిధిలో శ్రీశ్రీశ్రీ లక్ష్మిగణపతి రుద్ర చండి సహిత దత్తాయాగ మహోత్సవం కార్యక్రమం జరిగింది. శనివారం మూడుచింతలపల్లి మండలంలోని అద్రాస్‌పల్లి గ్రామ పరిధిలో శ్రీశ్రీశ్రీ లక్ష్మిగణపతి రుద్ర చండి సహిత దత్తాయాగ మహోత్సవం జరిగింది. దీనిలో రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి పాల్గొని యాగ పూజలు నిర్వహించారు. యజ్ఞహోమం ప్రత్యేక పూజలు కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, శామీర్‌పేట మండల జడ్పీటిసి ఎం.అనితలాలయ్య, అద్రాస్‌పల్లి గ్రామ సర్పంచు బి.లలిత నర్సింహ్మా, ఉపసర్పంచు జహంగీర్, పలువురు వార్డుసభ్యులు, అదే విధంగ పొన్నాల్ గ్రామ సర్పంచు బి.సుఖన్యసత్యనారాయణగౌడ్, ఎంపిటిసి మౌనికప్రసాద్, డైరక్టర్ అజయ్‌లక్ష్మి, నాయకులు పాల్గొన్నారు.

## మేడ్చల్ మున్సిపాలిటిని సందర్శించిన సిడిఎంఏ జాయింట్ డైరెక్టర్ గీత రాధిక

**మేడ్చల్, నవంబర్ 19. ప్రభాతవార్త ః** మేడ్చల్ మున్సిపాలిటిలో శనివారం సిడిఎంఎ జాయింట్ డైరెక్టర్ గీత రాధిక పర్యటించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ దీపిక నర్సింహారెడ్డితో కలిసి మున్సిపాలిటిలోని డిఆర్‌సిసి, ఎఫ్ఎస్‌టిపి సెంటర్లను, మున్సిపల్ పరిధి గిర్మాపూర్‌లోని వైకుంఠదామాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ మొక్కలు నాటారు. అనంతరం మేడ్చల్ మున్సిపాలిటిలో చేపడుతున్న తడి పొడి చెత్త సేకరణ, కంపోస్టింగ్ ఎరువు తయారి విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపాలిటిలో చేపడుతున్న తడి పొడి చెత్త సేకరణపై అదే విదంగా మేడ్చల్ పట్టణంలో నిర్మించబోయే ఇంటగ్రేటెడ్ వెజ్ నాన్ వెజ్ మార్కెట్ గురించి మున్సిపల్ చైర్ పర్సన్ తెలియపర్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అహ్మద్ సఫిఉల్లా, టిపిఎస్ రాజీవ్‌రెడ్డి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాంచందర్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ శంకర్, ఎన్వీరాన్మెంటల్ ఇంజనీర్ జ్ఞానేశ్వర్‌రెడ్డి, వర్క్ ఇన్‌స్పెక్టర్ లావణ్య తదితరులు పాల్గొన్నారు.




మొక్కలు నాటుతున్న సిడిఎంఏ జాయింట్ డైరెక్టర్ గీత రాధిక

## సిఎం దిష్టిబొమ్మ దగ్ధం

### -బిజెపి నాయకులు అరెస్ట్



అలియాబాద్ చౌరస్తా వద్ద సిఎం దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన తెలిపిన శామీర్‌పేట మండల బిజెపి నాయకుల దృశ్యం

**శామీర్‌పేట, నవంబరు 19, ప్రభాతవార్త**

నిజామాబాద్ ఎంపి అరవింద్ ఇంటిపై టిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు చేసిన దాడిని ఖండిస్తూ శామీర్‌పేట మండల బిజెపి నాయకులు నిరసన తెలిపి సిఎం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. శనివారం శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ చౌరస్తా వద్ద మండల బిజెపి అధ్యక్షులు కైర యాదగిరి ఆధ్వర్యంలో బిజెపి నాయకుల నిరసన కార్యక్రమం,సిఎం దిష్టిబొమ్మ దగ్ధం కార్యక్రమం జరిగింది. బిజెపి ఎంపి అరవింద్ ఇంటిపై టిఆర్ఎస్ వారు దాడులు చేయటాన్ని తీవ్రంగ ఖండిస్తున్నట్లు నాయకులు పేర్కొన్నారు. నిరసన తెలిపిన బిజెపి నాయకులు పలువురిని పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట మండల బిజెపి అధ్యక్షులు కైరయాదగిరి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కీసరి నర్సింగ్‌రావు, ఎంసిపల్లి మండల బిజెపి అధ్యక్షులు నందాల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి టి.నరేందర్‌గౌడ్, మహిళా మోర్చ రాష్ట్ర నాయకురాలు సునితనాయక్, బిజెవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్.రవీందర్‌గౌడ్, నాయకులు ఆర్.నారాయణ, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శబరిమలకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు



**మొయినాబాద్, నవంబర్ 19, ప్రభాతవార్త :**

అయ్యప్ప స్వామి దయతో క్షేమంగా తిరిగి గ్రామానికి చేరుకున్నామని అజీజ్‌నగర్ గ్రామ అయ్యపస్వాములు అన్నారు, అయ్యప్పమాల ధరించిన అజీజ్‌నగర్ గ్రామ అయ్యప్ప స్వాములు గత నెల 10వ తేదిన శబరిమలకు కాలినడకన పాదయాత్రగా వెళ్లారు, కాలినడకన అయ్యప్ప స్వామి దర్శనం అనంతరం తిరిగి శనివారం స్వగ్రామానికి వచ్చారు, వారిని ఘణంగా సన్నిధానం స్వాములు సన్మానించారు, పాదయాత్రగా వెళ్లిన స్వాములు నరెందర్ గౌడ్ శ్రీనివాస్ రెడ్డి అభిలాష్ రెడ్డి, సురెందర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, మహేందర్ రెడ్డిలు వీరిక సన్నిధానం గురుస్వామి వనం మాధవరెడ్డి ఆధ్వర్యంలో ఘణంగా సన్మానించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శబరిమల అయ్యప్పస్వామి దయతో, ఆయన ఆశిస్సులతో కాలినడకన వెళ్లి తిరిగి క్షేమంగా మా అందరిని మా స్వగ్రామానికి ఆ అయ్యప్ప స్వామి నడిపించారన్నారు, ఈ కార్యక్రమంలో గురుస్వాములు, శ్రీనివాస్ రెడ్డి, కుమ్మరి మహేందర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి మరియు సన్నిధానం స్వాములు పాల్గొన్నారు,

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



శామీర్‌పేటలో చక్రపాణి గురుస్వామి ఇటీవల మృతిచెందటంతో బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఆయన శిష్యబృందం

**శామీర్‌పేట, నవంబరు 19, ప్రభాతవార్త**

శామీర్‌పేట గ్రామానికి చెందిన చక్రపాణి గురుస్వామి గుండెపోటుతో ఇటీవల మృతిచెందటంతో ఆయన కుటుంబాన్ని ఆదుకోవటానికి మాలధారణ స్వాములు, శిష్యబృందం ఆర్థిక సహాయంను అందించారు. శనివారం ఆయన నివాసంకు వెళ్లి బాధిత కుటుంబానికి తమ చేయూతగ ఆర్థిక సహాయంను సుమారు 61,500రూపాయలు అందజేశారు. బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వారు తెలియజేశారు. అయ్యప్పమాలధార స్వాములకు చక్రపాణి గురుస్వామిగ వ్యవరించి పలు సార్లు శబరియాత్రకు తీసుకవెళ్లటం జరిగిందన్నారు. శామీర్‌పేట గ్రామానికి చెందిన పద్మారావు గురుస్వామి సమక్షంలో పలువురు మాలధార స్వాములు,భక్తులు తమ చేయూతగ ఆర్థికంగ ఆదుకోవటానికి బాధిత కుటుంబానికి అందజేశారు.

## వెంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం



**నాగారం నవంబర్19,ప్రభాతవార్త :**

నాగారం మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లి ఆర్.ఎల్ నగర్ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం వద్ద కార్తీక మాసం చివరి శనివారం పురస్కరించుకొని గ్రామ పురోహితులు (ఆలయ పూజారి) గొంగులూరి రాంమూర్తి శర్మ,శశాంక్ శర్మ,శైలేందర్ శర్మ ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు.అనంతరం ఆలయ ప్రాంగణంలో సుమారు 1500మందికి కార్తిక వనభోజనాలు ఏర్పాటు చేశారు.ఈ పూజ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,గ్రామ పెద్దలు,వివిధ కాలనీవాసులు ,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గౌడవెల్లిలో స్వచ్ఛత రన్

**మేడ్చల్, నవంబర్ 19. ప్రభాతవార్త :**

మేడ్చల్ మండలంలోని గౌడవెల్లి గ్రామంలో శనివారం ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా స్వచ్ఛతా రన్ కార్యక్రమాన్ని విద్యార్థులతో నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ పరిసరాలు బాగుంటేనె మనిషి ఆరోగ్యంగా జీవించగలుగుతాడని, పరిసరాలు స్వచ్ఛతకు ప్రతి ఒక్కరు మరుగుదొడ్లను ఉపయోగించాలని కోరాడు. గ్రామ పరిసరాల పరిశుభ్రత కోసం ప్రజలు సహకరించాలన్నాడు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



గౌడవెల్లి గ్రామంలో నిర్వహించిన స్వచ్ఛతా రన్ కార్యక్రమం

# కార్పొరేట్ పేరుతో కుల వృత్తుల పై కొరడా

### -రిలయన్స్ సెలూన్స్‌కు రాష్ట్రంలో ప్రవేశించనీయం
### -నాయిబ్రాహ్మణ జనశక్తి జిల్లా అధ్యక్షుడు మంగలి నర్సింహ నాయి

**మొయినాబాద్ నవంబరు 19, ప్రభాతవార్త :**

కార్పొరేట్ పేరుతో దేశంలో కుల వృత్తులపై ప్రభుత్వాలు కొరడా విసురుతున్నాయి, భారతదేశం అంటేనే కుల వృత్తులకు పునాది. కుల వృత్తులే జీవనాదారంగా జీవిస్తున్నాయి. నేటికి కుల వృత్తుల పై ఆదారపడే కుటుంబాలు కోట్లలో ఉన్నాయన్నారు, శనివారం రంగారెడ్డి జిల్లా నాయిబ్రాహ్మణ జనశక్తి అధ్యక్షులు మంగలి నిర్సింహ నాయి వార్త పత్రికతో మాట్లాడుతూ రిలయన్స్ సెలూన్స్‌కు రాష్ట్రంలో ప్రవేశించడానికి ప్రయత్నిస్తున్నాయని, వాటికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనుమతులను నిరాకరించాలని కోరారు, క్షౌర వృత్తిలో రిలియన్స్ ప్రవేశిస్తే తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 10 లక్షల మంది నాయి బ్రాహ్మణులు క్షౌర వృత్తిలో పనిచేస్తున్నారని, కార్పొరేట్ వ్యవస్థ పేరుతో రిలియన్స్ తెలంగాణలో దాపరిస్తే పదిలక్షల మంది నాయిబ్రాహ్మణ కుటుంబాలు రోడ్డునపడి ఆకాలి చావులు చస్తారన్నారు, ఇప్పటికే ఎయిర్ సెలూన్స్ ప్రైవేట్ వ్యక్తుల చేతులోకి వెల్లాయని అన్నారు, రాష్ట్రంలో గ్రామాల్లో పెళ్లిలకు, దినకర్మలకు రిలియన్స్ సెలూన్స్ వచ్చి క్షౌర వృత్తి చేస్తాయా అన్ని ప్రశ్నించారు, ! సాంప్రదాయలంటు, మన సంస్కృతి, మన దర్మమం టు మాట్లేడే నాయకులు మరి మన సాంప్రాదాయలను కాలరయడానికి రిలియ న్స్ వస్తుందని దాన్ని అడ్డుకోవడానికి అన్ని పార్టీలు, అన్ని వర్గాలు నాయిబ్రా హ్మణులకు మద్దతు తెలుపాలన్నారు, ఇప్పటికే కార్పొరేట్ కంపెనీల పేరుతో దేశంలోని మాదిగలు ప్రధాన వృత్తి అయిన, చెప్పుల వృత్తిని, డప్పుల వృత్తిని, కార్పొరేట్ చేసి వారి కడుపుకోట్టి కోట్లు డగిస్తున్నాయన్నారు, విశ్వబ్రాహ్మణుల ప్రధాన వృత్తులైన వ్యవసాయ పనుముట్లు, పర్నిచర్, గోల్డ్ స్మిత్‌ల వృత్తిని, కార్పొరేట్‌లు దోసుకుంటున్నాయన్నారు, పద్మశాలీల ప్రధాన వృత్తి అయిన బట్టల వృత్తిని కార్పొరేట్ చేశాయన్నారు, దాసరి కుల స్థులు వారి వృత్తిని కార్పొరేట్‌లు దోచుకుంటే కనీసం ఆజాతులు ఈ రోజు కనుమ రుగైన దుస్థితి ఈ దేశంలో ఉందన్నారు, ఇలా చెప్పుకుంటు పోతే దేశంలో ఎన్నో కుల వృత్తులను కార్పొరేట్ పేరుతో తుంగలోకి తోక్కి, వారి బ్రతుకులను రోడ్డుకీ డ్చాయన్నారు, ఇప్పుడు నాయిబ్రాహ్మణుల వృత్తిని కూడ కార్పొరేట్ పేరుతో దోచుకోవాలని చైస్తున్న రిలియన్స్ సెలూన్స్ పేరుతో వస్తున్నారని అన్నారు. కార్పొరేట్ పేరుతో వస్తున్న రిలియన్స్ సెలూన్‌లను అడ్డుకోవడానికి సిద్దంగా ఉందన్నారు, నాయిబ్రాహ్మణుల కడుపుకోట్టి వారి బ్రతుకులను రోడ్డుమీదకు ఈడ్చుతానంటే కచ్చితంగా నాయిబ్రాహ్మణ జనశక్తి చూస్తు ఊరుకోదని ఈ మా ఉద్యమానికి అన్ని కుల వృత్తులు మద్దతు తెలు పాలని, తెలంగాణ ప్రభుత్వం రిలియన్స్ సెలూన్‌లకు రాష్టంలో అనుమతిని ఇవ్వకుండా నాయిబ్రాహ్మ ణులకు అండగా నిలబడాలని ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణ జనశక్తి రంగారెడ్డి జిల్లా అద్యక్షుడు నర్సింహ నాయి కోరారు.



డీల్లీలో జంతర్‌మంతర్‌లో కార్పొరేట్ సెలూన్‌లకు వెతిరేకంగా నాయి బ్రాహ్మణుల నిరసన

# స్వర్గీయ ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయం

### -టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి హరివర్ధన్‌రెడ్డి



ఇందిరాగాంధీ విగ్రహంకు పూలమాల వేసి నివాళులు అర్పించిన టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి హరివర్ధన్‌రెడ్డి,పాల్గొన్న నాయకులు



దేవరయాంజాల్‌లో స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ విగ్రహంకు పూలమాల వేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకుల దృశ్యం

**శామీర్‌పేట, నవంబరు 19, ప్రభాతవార్త**

స్వర్గీయ మాజీ ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ 105వ జయంతిని పురస్కరించుకుని దేవరయాంజాల్, శామీర్‌పేట గ్రామాల్లోని ఇందిరాగాంధీ విగ్రహాలకు పలువురు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. శనివారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని దేవరయాంజాల్‌లో ఇందిరగాంధీ విగ్రహంకు, శామీర్‌పేటలోని ఇందిరాగాంధీ విగ్రహంకు పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి ఎస్.హరివర్ధన్‌రెడ్డి ఆయా గ్రామాల్లో పర్యటించి ఇందిరాగాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో, శామీర్‌పేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ జయంతి కార్యక్రమాలు జరిగాయి. స్వర్గీయ ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయమని హరివర్ధన్‌రెడ్డి అన్నారు. పలు సంస్కరణలు చేపట్టి నవభారత నిర్మాణంకు ఇందిరాగాంధీ కీలకపాత్ర నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట మండల, తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ నాయకులు అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి, వై.శంకర్‌గౌడ్, తూంకుంట మున్సిపల్ కౌన్సిలర్ ఎస్.మధుసూదన్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచు టి.శంకర్‌గౌడ్, పార్టీ నాయకులు మురళిగౌడ్, రాము, యాదగిరి, శ్రీనివాస్‌యాదవ్, ధర్మారెడ్డి, కొండల్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎం.మహేందర్‌యాదవ్, శామీర్‌పేట మండల కాంగ్రెస్ నాయకులు వై. బిక్షపతి, మేడి మల్లేశ్, ఎం.అంజనేయులు, సత్యం, రమేశ్, రాజు, సంజీవరెడ్డి, ఆనంద్, వాసు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడిగా బాలమల్లేశ్ మూడోసారి ఎన్నిక

### -ప్రజల కోసం ఉద్యమాలు, పోరాటాలు ఎంచుకుని పార్టీపరంగా ముందుకు సాగుతున్న వైనం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి నవంబరు 19, ప్రభాతవార్త**

సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులుగా ఎన్.బాలమల్లేశ్ వరుసగా మూడోసారి కూడ ఎన్నికయ్యారు. మేడ్చల్ జిల్లా యాప్రాల్‌కు చెందిన ఎన్.బాలమల్లేశ్ మూడోసారి సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులుగా ఎన్నికావటం జరిగింది. నగరంలోని మగ్దుంభవన్‌లో రెండు రోజుల పాటు సిపిఐ రాష్ట్ర సమితి సమావేశాల్లో బాల్‌మల్లేశ్‌ను మూడోసారి సభ్యులు ఎన్నుకున్నారు. గతంలో 2005 సంవత్సరం నుంచి కొన్నేళ్ల పాటు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా సిపిఐ కార్యదర్శిగా పని చేసిన సంగతి తెలిసిందే. 2016లో వరంగల్‌లో జరిగిన పార్టీ మహాసభల్లో మొదటి సారి, 2018లో మంచిర్యాలలో జరిగిన మహాసభల్లో రెండో సారి, 2022లో మగ్దూంభవన్‌లో జరిగిన సమితి సమావేశంలో మూడో సారి సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యునిగా ఎన్నికయ్యారు. ఇటీవల విజయవాడలో జరిగిన సిపిఐ జాతీయ మహాసభలోనూ సిపిఐ జాతీయ తెలంగాణ కౌన్సిల్ సభ్యునిగా బాలమల్లేశ్ ఎన్నికకావటం జరిగింది. రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కూడ ఆయన కొనసాగుతూ ఉన్నారు. ముందుగా ఎఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్‌లో కూడ రాష్ట్ర,జాతీయ స్థాయిలో ఎన్.బాలమల్లేశ్ పనిచేశారు. ఆ తరువాత సిపిఐలో రాణించినట్లు పార్టీ నాయకులు పేర్కొనటం జరిగింది. మూడోసారి సిపిఐ రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులుగా ఎన్.బాలమల్లేశ్ ఎన్నిక కావటం పట్ల పలువురు పార్టీ నాయకులు అభినందనలు తెలిపారు. సిపిఐలో బాలమల్లేశ్ మంచి గుర్తింపును సాధించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పలు ప్రజావ్యతిరేక విధానాలపై వెళ్లటంపై పలు సార్లు సిపిఐ నుంచి ఉద్యమాలు, పోరాటాలు చేయటం, పార్టీని పటిష్టపర్చటంలో ఎన్.బాలమల్లేశ్ ముందుంటున్న సంగతి తెలిసిందే.



ఇటీవల కేంద్ర ప్రభుత్వ తీరును, తెలంగాణకు ప్రధాని రాకను నిరసిస్తూ జిల్లాలో ఆందోళన వ్యక్తం చేస్తుండగ పోలీసులు ఎన్.బాలమల్లేశ్‌ను అరెస్ట్ చేస్తున్న దృశ్యం (ఫైల్‌ఫోటో)

# రయ్...రయ్..రయ్

### -ఉత్సాహంగా సాగిన ఇండియన్ రేసింగ్ లీగ్
### -రేసింగ్ కార్లతో దద్దరిల్లిన సాగరతీరం
### -భారీగా హాజరైన అభిమానులు

**హైదరాబాద్, నవరంబర్ 19,ప్రభాతవార్త:**

నగరంలోని హుస్సేన్ సాగర్ తీరంలో ఇండియన్ రేసింగ్ లీగ్ ప్రారంభమైంది. స్ట్రీట్ సర్క్యూట్‌పై స్పోర్ట్‌కార్లు రయ్..రయ్ మంటూ పరుగులు తీశాయి. రేసింగ్‌కి ముందు ట్రయల్ రన్ నిర్వహించగా ..క్వాలిఫైయింగ్ 1,2 తర్వాత రేస్ 1 స్ప్రింట్‌ను మంత్రి కెటిఆర్ ప్రారంభించారు. 3.10గంటల నుంచి 3.20 గంటల వరకు క్వాలిఫయింగ్-1డ్రైవర్ ఏబృందం, 3.30 నుంచి 3.40 నిమిషాల వరకు క్వాలిఫయింగ్ -2 బి బృందం రేస్ ప్రారంభించింది. సాయంత్రం 4గంటల నుంచి 4.45గంటల వరకు మెయిన్ రేస్ జరిగింది. 2023 ఫిబ్రవరి 11న జరగనున్న ఫార్ములా భాగంగా ఈరేస్ నిర్వహిస్తున్నారు. ఈరేసింగ్‌లో 12కార్లు, 6బృందాలు, నలుగురు డ్రైవర్లు, మహిళా రేసర్లు పాల్గొన్నారు. 50 శాతం దేశంలోని రేసర్లు ,మరో 50శాతం విదేశీ రేసర్లు ఇండియన్ రేసింగ్ లీగ్‌లో పాల్గొన్నారు. పెట్రోల్ కార్లు 240కి.మీ స్పీడ్‌తో వెళ్లాయని, ఎలక్రిక్ కార్లయితే గరిష్ట వేగం 320 కిమీ ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. కాగా ఈరేసింగ్ హైదరాబాద్, బెంగళూరు, గోవా, చెన్నై, కొచ్చి బృందాలు రేసింగ్‌లో పాల్గొన్నాయి.

**తరలివచ్చిన అభిమానులు..**

రేసింగ్‌ను వీక్షించడానికి పెద్ద ఎత్తున అభిమానులు తరలివచ్చారు. నిర్వాహకులు కూడా ప్రేక్షకుల కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. మొత్తం 7,500 టికెట్లు అమ్ముడుపోయాయని తెలిపారు. ఈరేసింగ్‌లో మొత్తం 18 మూలమలుపులు ఉండగా ప్రతి మలుపు వద్ద వైద్యశిభిరాన్ని ఏర్పాటు చేశారు. ఎలాంటి ప్రమాదం జరిగినా వెంటనే చికిత్స అందించడానికి ఆసుపత్రికి తీసుకెళ్ళడానికి ప్రత్యేకంగా అంబులెన్స్‌ను కూడా సిద్ధం చేసి ఉంచారు. మంత్రి కెటిఆర్ ఐమాక్స్ వద్ద ప్రేక్షలతో పాటు నిల్చుని రేసింగ్‌ను వీక్షించారు.

**సోమవారం వరకు ట్రాఫిక్ ఆంక్షలు..**

ఇండియన్ రేసిర్ లీగ్ సందర్భంగా నెక్లెస్‌రోడ్,ఎన్టీఆర్ మార్గ్‌లో ట్రాఫిక్ పోలీసులు ఆంక్షలు విధించారు. ఖైరతాబాద్ నుంచి ఐమాక్స్, ఇందిరా గాంధీ విగ్రహం నుంచి ఎన్టీఆర్ మార్గ్, లుంబినీ పార్క్, ఎన్టీఆర్ పార్క్ మీదుగా ట్రాక్ తిరిగి ఐమ్యాక్స్ దగ్గర ఉన్న గ్యారేజీకి చేరుకుంటుంది కాబట్టి ఖైరతాబాద్ కూడలి నుంచి ఫ్లైఓవర్ మీదుగా రాకపోకలు సాగించే వాహనాలు నెక్లెస్‌రోడ్, రోటరీ వైపు వెళ్లడానికి అనుమతి లేదు. ఈరూట్ నుంచి వచ్చే వాహనాలను పిజేఆర్ విగ్రహం, షాదన్ కాలేజీ, రవీంద్రభారతి వైపు మళ్ళించారు. అలాగే బుద్ధభవన్ నల్లగుట్ట జంక్షన్ నుంచి నెక్లెస్‌రోడ్ రోటరీ వైపు వచ్చే వాహనాలను రాణిగంజ్, ట్యాంక్‌బండ్ వైపు మళ్లించారు. రసూల్ పురా, మినిస్టర్ రోడ్ నుంచి నల్లగుట్ట మీదుగా నెక్లెస్‌రోడ్ రోటరీ వైపు వచ్చే వాహనాలను నల్లగుట్ట జంక్షన్ వద్ద రాణిగంజ్ వైపు మళ్ళించారు. ఇక్బాల్ మినార్ జంక్షన్ నుంచి తెలుగుతల్లి, ట్యాంక్‌బండ్‌వైపు వెళ్లే వాహనాలను కట్టమైసమ్మ దేవాలయం వైపు మళ్ళించారు. బిఆర్‌కె భవన్ నుంచి నెక్లెస్‌రోడ్,రోటరీ వైపు వెళ్లే వాహ నాలను తెలుగు తల్లి జంక్షన్ వద్ద ఇక్బాల్ మినార్ -రవీంద్రభారతి జంక్షన్ వైపు మళ్ళించారు. వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని పోలీసులు సూచించారు. సోమవారం వరకు ఆంక్షలు అమల్లో ఉంటాయని తెలిపారు.

## ప్రభుత్వ స్థలాలు పరిరక్షించాలని బీజేపీ నాయకుల వినతి

నార్సింగి, నవంబర్ 19 ప్రభాతవార్త : ప్రభుత్వ స్థలాలను పరిరక్షించాలని కోరుతూ శనివారం మణికొండ మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు బీరప్ప కమీషనర్ ఫల్గుణ్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీరప్ప మాట్లాడుతూ మణికొండ మున్సిపల్ పరిధిలో ఉన్న ప్రభుత్వ స్థలాలు ఎన్ని? పార్కులకు కేటాయించిన స్థలాలు ఎన్ని? వీటిలో ప్రభుత్వ భూములని బోర్డులు పెట్టాలని,పార్కుల చుట్టూ ప్రహారీ గోడలు నిర్మించాలని కోరినట్లు తెలిపారు. ఈ మున్సిపాలిటీలో భూముల విలువ పెరుగడంతో కబ్జాదారులు ప్రభుత్వ భూములను ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని, ఇలాంటి వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. అధికారులు స్పందించి సరైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని, అలా చేయలేదంటే అధికారులే పరోక్షంగా కబ్జాదారులకు వత్తాసు పలుకుతున్నారని మేము భావించాల్సి వస్తుందన్నారు. ఈ విషయంపై అధికారులు స్పందించకపోతే బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని కమీషనర్‌కు ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నట్లు బీరప్ప వివరించారు. మా వినతిపత్రం చదివిన తరువాత కమీషనర్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. కమీషనర్‌కు వినతిపత్రం అందజేసిన వారిలో పి.శ్రీనివాస్, రాఘవరెడ్డి, కౌన్సిలర్ శ్రీకాంత్, వందన, నాయకులు లక్ష్మీ, శంకర్‌సింగ్, ఇందిర, నరసయ్య చారి, శ్రీనివాస్‌రెడ్డి, అనితాదేవి, వెంకటాచారి, వినోద్, రాములు తదితరులు ఉన్నారు.

## బాలికల సంరక్షణలో అందరూ భాగస్వాములు కావాలి

**చార్మినార్,నవంబరు 19 ప్రభాతవార్త :** బాలికల సంరక్షణలో అందరూ భాగస్వాములు కావాలని సిడబ్ల్యూసీ చైర్‌పర్సన్ శైలజ అన్నారు. బాలల వారోత్సవాలు సందర్భంగా ఆమె శనివారం అశ్రిత రెయిన్ హోమ్స్‌ను సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలకు అనాథ ధృవీకరణ సర్టిపికెట్ ఇవ్వటం ప్రభుత్వం భాద్యతని తెలిపారు.కోఆర్డినేటర్‌వి.పర్వతాలు మాట్లాడుతూ అశ్రిత హోం చిన్నారులకు జనన,ఆధాయ సర్టిఫికేట్లతో పాటు ఆధార్ కార్డులను ఇప్పించాలని సిడబ్ల్యూసీ చైర్ పర్సన్ శైలజను కోరారు.బాలల హక్కులవారోత్సవాల ముగింపు కార్యక్రమంలో రోటరీ క్లబ్‌ఆఫ్ అభ్యుదయ హైదరాబాద్ సభ్యులు అనురాధ,అశ్రిత హోం సిబ్బంది పాల్గొన్నారు.

**శ్రీ భాగ్యలక్ష్మీ మందిరంలో ప్రత్యేక పూజలు**

చార్మినార్,నవంబరు 19 ప్రభాతవార్త : చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరాన్ని శనివారం యానిమల్ వేల్ఫేర్ బోర్డు ఆఫ్ ఇండియా నోడల్ అధికారి కిషం మిట్టల్,తెలంగాణ గోశాల ఫెడరేషన్ అధ్యక్షులు మహేష్ అగర్వాల్‌తో పాటు పలువురు సందర్శించారు.శ్రీ భాగ్యలక్ష్మీ అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి వారు అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు శ్రీనివాస్ రెడ్డి,రాంచంద్రా రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

## పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన జడ్పిటిసి హరివర్ధన్‌రెడ్డి



కొల్తూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల మధ్యాహ్న భోజనాన్ని మూడుచింతలపల్లి మండల జడ్పీటిసి ఎస్.హరివర్ధన్‌రెడ్డి సందర్శించి పరిశీలించిన దృశ్యం

**శామీర్‌పేట, నవంబరు 19, ప్రభాతవార్త**

కొల్తూర్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం తయారును మూడుచింతలపల్లి మండల జడ్పీటిసి సభ్యులు ఎస్.హరివర్ధన్‌రెడ్డి సందర్శించి పరిశీలించారు. శనివారం మూడుచింతలపల్లి మండలంలోని కొల్తూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల కోసం అందిస్తున్న మధ్యాహ్న భోజనం తయారును స్వయంగ సందర్శించి వంటకాలను పరిశీలించారు. ఉపాధ్యాయులతో, నిర్వాహకులతో, విద్యార్థులతో మధ్యాహ్నభోజనం అందిస్తున్నవ విధానాన్ని నాణ్యతను హరివర్ధన్‌రెడ్డి పరిశీలించారు. మధ్యాహ్నం భోజనం అందిస్తున్న వంట చేస్తున్న నిర్వాహకులు మహిళల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగ విద్యార్థుల ఇబ్బందులను మధ్యాహ్నబోజనం నాణ్యత గురించి ఆరా తీశారు. నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగ పెరుగుతున్నప్పటికీ ప్రభుత్వం మాత్రం మధ్యాహ్నం భోజనం సరుకుల రేట్లు మాత్రం పెంచటం లేదని హరివర్ధన్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మధ్యాహ్న భోజనం, పౌష్టికాహారం,ఇతర సరుకులకు సంబంధించి మెను నిధులు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు గ్రామ సర్పంచు ఎన్.శిల్పయాదగిరి, ఉపసర్పంచు జైపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ పైపులైన్ పనులకు మరమ్మతులు




పైపు లైను పనుల మరమ్మత్తు చేయిస్తున్న కౌన్సిలర్ దేవరాజ్

**మేడ్చల్, నవంబర్ 19. ప్రభాతవార్త :**

మేడ్చల్ మున్సిపాలిటిలోని 3వ వార్డులో గల రహదారిపై మిషన్ భగీరథ పైపు లైను పగిలిపోయింది. వెంటనే స్థానిక కౌన్సిలర్ దేవరాజ్ స్పందించి సిబ్బంది చేత పైపులైను మరమ్మత్తు పనులు చేయించి దగ్గరుండి బాగు చేయించాడు.

## జాతీయ రహదారిపై బిజెపి నాయకుల ధర్నా



ధర్నాలో పాల్గొన్న బిజెపి నాయకులు.

**బొంరాస్‌పేట్,నవంబర్19,ప్రభాతవార్త :**

హైదారాబాద్-బీజాపూర్ జాతీయ రహదారిపై శనివారం నాడు బిజెపి ఎంపి ధర్మపురి అరవింద్ ఇంటిపై చేసిన దాడికి నిరసనగా బిజెపి మండల అధ్యక్షులు నర్సిములు,నాయకులు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపి అరవింద్ ఇంటిపై బిఆర్ఎస్ గుండాలు చేసిన దాడికి నిరసనగాధర్నా కార్యక్రమం నిర్వహించి ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటంను దహనం చేయడం జరిగిందన్నారు.ఇలాంటి సంఘటనలు మళ్ళీ జరగకుండా పోలీసులు,ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలోజిల్లా కార్యదర్శి బాబయ్య నాయుడు,ఓబిసి మోర్చా ఉపాధ్యాక్షులు శ్రీనివాస్, గిరిజన మోర్చా అధ్యక్షులులు రాజునాయక్,బలరాం యాదవ్,రాములు, రామయ్య,సురేందర్,పారస్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గోన్నారు.

## ప్రతిగ్రామంలో జెండా ఆవిష్కరణ నిర్వహించాలి

### -మండల అధ్యక్షులు తిరుపతయ్య



జెండాలను పంపిణీ చేస్తున్న నాయకులు.

**బొంరాస్‌పేట్,నవంబర్19,ప్రభాతవార్త :**

బొంరాస్‌పేట్ మండల వ్యాప్తంగా ముదిరాజ్‌లు ప్రతిగ్రామంలో జెండా అవిష్కరణ కార్యక్రమంను సోమవారం నాడు నిర్వహించాలని ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు తిరుపతయ్య,తాలుక అధ్యక్షులు నర్సిములు అన్నారు. తుంకిమెట్ల గ్రామంలో ముదిరాజ్ జెండాలు,గోడపత్రికలను పంపిణీ చేశారు. ముదిరాజ్‌లను బిసి డి నుండి బిసి ఏ గ్రూపులోకి మార్చాలన్నారు. ముదిరాజ్‌ల న్యాయపరమైన డిమాండ్లను ప్రభుత్వం నేరవేర్చాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు అంజిలయ్య, కృష్ణయ్య, నర్సిములు,శివకుమార్ తదితరులు పాల్గోన్నారు.

## ఎన్ఎస్ఎస్ ద్వారా క్రమశిక్షణ, సమయపాలన: సీఐ

**ఘట్‌కేసర్, నవంబర్ 19, ప్రభాతవార్త:** నైతిక విలువలతో కూడిన జీవన విధానాన్ని విద్యార్థులు అలవరచుకోవాలని ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ వి.అశోక్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో శనివారం ఎన్ఎస్ఎస్ సెల్ యూనిట్-1, యూనిట్-4లో చేరిన వాలీంటర్లకు ఒరియెంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఘట్‌కేసర్ సీఐ వి.అశోక్‌రెడ్డి విచ్చేసి మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్‌లో చేరడం ద్వారా క్రమశిక్షణ, సమయపాలన వంటి అంశాలు అలవరచుకోవచ్చని తెలిపారు. సీనియర్ విద్యార్థులు ర్యాగింగ్ లాంటి చర్యలుకు దూరంగా ఉండాలని సూచించారు. రీసెర్చ్ అసోసియేట్-మోటివేటర్ రవితేజ మాట్లాడుతూ మన బ్రతుకు మారుర.. జనం మారితే ఈజగతి మారురా అంటూ వాలీంటర్లకు ఎన్ఎస్ఎస్ ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ఎన్ఎస్ఎస్‌లో చేరి గ్రామీణ ప్రాంతాల్లో సామాజిక సేవలు అందిస్తే ధృవపత్రం వస్తుందని ఉద్యోగాలులో కూడా ప్రాధాన్యత ఇస్తారని తెలిపారు. ఈకార్యక్రమంలో ఫార్మసీ డీన్ డాక్టర్ వసుధభక్షి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ సమన్వయకర్త డాక్టర్ చెన్నకేశ్ మల్లేశ, ఎన్ఎస్ఎస్ యూనిట్-1, 4 ప్రోగ్రామ్ అధికారులు పి.నవీన్, జి.కిరణ్‌కుమార్, ఫార్మసీ విభాగం కోఆర్డినేటర్ బాబాశంకర్, ఎంబిఏ కోఆర్డినేటర్ మాధవి, అధ్యాపకురాలు శిరీష, వాలీంటర్లు అఖిల, సల్మా, అశ్విని, తరుణి తదితరులు పాల్గొన్నారు.




కార్యక్రమంలో మాట్లాడుతున్న ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ అశోక్‌రెడ్డి



తలకొండపల్లి మండలంలో ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా పండ్లు పంపిణీ చేస్తున్న వంశీచంద్‌రెడ్డి, నాయకులు



ఇందిరాగాంధీ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు



ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న పార్టీ నాయకులు



చేవెళ్ల మండల కేంద్రంలోని మాజీ ప్రధాని ఇందిరా గాంధీ విగ్రహానికి పూల మాలు వేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు వసంతం, వెంకట్‌స్వామిలు

# ఇందిరాగాంధీ సేవలు మరువలేనివి

### తలకొండపల్లి మండలంలో

**తలకొండపల్లి నవంబర్19, ప్రభాతవార్త :** భారత మాజీ ప్రధాని మాజీ కాంగ్రెస్ పార్టీ అధినాయకరాలు ఇందిరా గాంధీ జయంతిని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుజ్జుల మహేష్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. తలకొండపల్లి మండల పరిధిలోని జంగారెడ్డిపల్లి గ్రామంలోని ఇందిరా గాంధీ విగ్రహం వద్ద నిర్వహించిన జయంతి కార్యక్రమానికి కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే వంశీచంద్ రెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరైనారు. ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. సందర్భంగా వంశీచంద్ రెడ్డి మాట్లాడుతూ...ఇందిరాగాంధీ సేవలు భారతదేశానికి మరువలేనివి అన్నారు. దేశానికి ఎన్నో సంస్కరణ చేసిన ఘనత ఆమెకే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుజ్జుల మహేష్, సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి, డోకూరి ప్రభాకర్ రెడ్డి, అజీమ్, రఘు మారెడ్డి, రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

### జిల్లెడు చౌదరిగూడ మండలంలో

**జిల్లెడు చౌదరిగూడ, నవంబర్ 19, (ప్రభాతవార్త):** మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి కార్యక్రమాలను జిల్లెడు చౌదరిగూడ మండలంలో శనివారం ఘనంగ జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఇందిరా గాంధీ దేశానికి చేసిన సేవలను పలువురు కొనియాడారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్‌సెల్ మండల అధ్యక్షుడు వెంకటనర్సింహారెడ్డి, మహిళ అధ్యక్షురాలు రజిత, ఆంజనేయులు, మహెష్, భాస్కర్, అశోఖ్, కలీల్, తదితరులు పాల్గొన్నారు.

### షాబాద్ మండలంలో

**షాబాద్, నవంబర్ 19, ప్రభాతవార్త :** ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్, డీసీసీ ప్రధాన కార్యదర్శి కుమ్మరి చెన్నయ్య తెలిపారు. శనివారం షాబాద్‌లో పార్టీ కార్యాలయంలో 105వ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... భారతదేశ మొదటి మహిళా ప్రధాని, ఉక్కుమహిళా, భారతరత్న స్వర్గీయ ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీలు ఆశోక్, మల్లేష్, నాయకులు ఖుద్దూస్, జంగయ్య, గౌరీశ్వర్, సత్యం, యాదగిరి, శ్రీకాంత్, మల్లేష్, సాయికుమార్‌రెడ్డి, ఆంజనేయులు, యూనిస్, మల్లేష్ తదితరులు ఉన్నారు.

### చేవెళ్ల మండలంలో

**చేవెళ్ల, నవంబర్ 19, ప్రభాతవార్త :** భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం సినియర్ నాయకుడు సున్నపు వసంతం అన్నారు. ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకుని శనివారం చేవెళ్ల మండల కేంద్రంలోని అమె విగ్రహానికి మాజీ డిసిసి అధ్యక్షుడు పడాల వెంకట్‌స్వామి, తెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్ అధ్యక్షుడు పిసిసి మెంబర్ సత్యనారాయణరెడ్డి, పిసిసి సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్‌లతో కలిసి పూల మాలలు వెసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం సినియర్ నాయకుడు సున్నపు వసంతం మాట్లాడుతూ భారతరత్న, భారత మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ సేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో మ ండల పార్టీ అధ్యక్షుడు వీరేందర్‌రెడ్డి, డిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి పెకంటయ్యగౌడ్, చేవెళ్ల సర్పంచ్ శైలజ ఆగిరెడ్డి, చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి, గుండాల సహకార సంఘం చైర్మన్ బుచ్చిరెడ్డి, ఎంపిటిసి గుండాల రాములు, న్యాలట మాజీ సర్పంచ్ బాలయ్య, నియోజకవర్గ యూత్ నాయకుడు మహేశ్వర్‌రెడ్డి, చేవెళ్ల ఉప సర్పంచ్ గంగి యాదయ్య, మండల పార్టీ ఉపాధ్యక్షుడు సత్యనారాయణ, నాయకులు మల్లేష్ యాదవ్, మాజీ సర్పంచ్ గోపాల్‌రెడ్డి, పాండు యాదవ్, రాములు, గోపాల్, భాను, శరత్, కిరణ్, శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### షాద్‌నగర్ మండలంలో

**షాద్‌నగర్, నవంబర్ 19, (ప్రభాతవార్త) :** బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం ఆరాటపడి ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చి దేశానికి ముందుకు నడిపిన మహా నేత ఇందిరాగాంధీ సేవలు మరువలేనివని, ఆమె సేవలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జీ వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం దేశ తొలి మహిళ ప్రధాని అయిన ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ షాద్‌నగర్ నియోజకవర్గ ఇంఛార్జీ వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని కేశంపేట రోడ్డులో ఉన్న ఇందిరాగాంధీ విగ్రహానికి కాంగ్రెస్ శ్రేణులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



హాజీపల్లిలో ఇందిరాగాంధీకి నివాళులర్పిస్తున్న వీర్లపల్లి శంకర్, నాయకులు

అదేవిధంగా ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని హాజీపల్లి గ్రామంలో గ్రామ డీప్యూటీ సర్పంచి సుదర్శన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేసి అనంతరం గ్రామంలో ఉన్న ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... బీద ప్రజల అభివృద్దే లక్ష్యంగా పనిచేసిన మహానేతగా ఇందిరాగాంధీ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని ఆయన కొనిడాయాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి జంగమ్మ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యాదయ్యయాదవ్, పీసీసీ సభ్యుడు బాబర్‌ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు బాలరాజుగౌడ్, కేశంపేట మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశప్ప, ఫరూఖ్‌నగర్ మండల అధ్యక్షుడు ఆశన్నగౌడ్, కొందుర్గు మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, ఐఎన్టీయూసీ రఘు, చెంది తిరుపతిరెడ్డి, నందిగామ ఎంపీటీసీ చంద్రపాల్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ అప్పి, పురుషోత్తంరెడ్డి, ఖదీర్, ముబారక్, మహేష్, లింగారెడ్డిగూడ ఆశోక్, నవీన్, శ్రీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలి



ఎంపి రాములును కలిసిన మండల నాయకులు

**తలకొండపల్లి నవంబర్19, ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని దేవునిపడకల్ గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, ఎంపి రాములుకు సీనియర్ నాయకులు ఒరుగంటి వెంకట్‌రెడ్డి, మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు కుమ్మరి శంకర్, ఉప సర్పంచ్ రాజమోని తదితరులు వినతిపత్రం అందజేసి నిధులు మంజూరు చేయాలని కోరారు. తర్వాత గ్రాంధాలయ చైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డికి నిధులు మంజూరు చేయుటకు ఎమ్మెల్యే ఇచ్చిన లెటర్‌ను చైర్మన్‌కి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి రవి, విద్య కమిటీ అధ్యక్షుడు లక్ష్మయ్య, నాయకులు ఎం సత్యం, గ్రామ రైతు కమిటీ అధ్యక్షుడు ఆర్ అంజయ్య గౌడ్, యూత్ మండల ఉప అధ్యక్షుడు మల్లేష్, వార్డు మెంబర్స్ నర్సింహా, గణేష్, వెంకటేష్, పాల్గొన్నారు.

## కానిస్టేబుల్, ఎస్సై అభ్యర్థులకు చేయూత



**తలకొండపల్లి నవంబర్19, ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల కేంద్రంలో కానిస్టేబుల్, ఎస్సై పరీక్షలకు అర్హత సాధించి అభ్యర్థులకు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో షూస్, ట్రాక్స్ పంపిణీ చేశారు. అనంతరం గ్రామ యువకులు క్రికెట్ వాలీబాల్ కిట్లు కావాలని, అదే విధంగా క్వాలిపై అయిన వారికి గ్రౌండ్ లెవలింగ్ చేయించాలని తెలియజేయడంతో వం ప్రసాద్ రెడ్డి స్పందించి వెంబడే గ్రౌండ్‌ని క్లిన్ చేయమని చెప్పారు. యువకులు కోరినటువంటి స్పోర్ట్స్ కిట్టుని అందజేస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా యువకులు ఐక్యత ఫౌండేషన్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు నూనె రాఘవేందర్, మ్యాక భారత్ రెడ్డి, పోతుగంటి విజయ కుమార్, మల్లయ్య జగన్, పి. సురేష్, శ్రీశైలం, రమేష్, హరీష్ కుమార్, శ్రీరాములు, శ్రీకాంత్, యాయ్య, శ్రీశైలం, శ్రీను, సురేష్, శ్రీను, కృష్ణ, సందీప్, మల్లేష్, కర్ణకర్ శ్రీకాంత్, నవీన్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

### చంద్రమ్మకు నివాళులర్పించిన ఎంపిపి నిర్మల శ్రీశైలం గౌడ్

**తలకొండపల్లి నవంబర్19, ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల బిజెపి అధ్యక్షుడు తిరుమణి రవి గౌడ్ తల్లి చంద్రమ్మ శనివారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న తలకొండపల్లి ఎంపిపి నిర్మల శ్రీశైలం గౌడ్ చంద్రమ్మ పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రవి గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి ధైర్యం చెప్పారు. చంద్రమ్మ మరణం రవి కుటుంబానికి తీర్చలేని లోటని, ఆమె ఎక్కడున్నా ఆత్మ శాంతించాలని భగవంతుని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో తిరుమణి విష్ణు గౌడ్, గుంద్రాతి కుమార్ గౌడ్, తిరుమణి రామస్వామి గౌడ్, యాదయ్య గౌడ్, కృష్ణ గౌడ్, శేఖర్ గౌడ్, గౌడ సంఘం సోదరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతమైన జీవనానికి వ్యాయామం అవసరం



వ్యాయామంపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**శంకర్‌పల్లి, నవంబర్ 19, ప్రభాతవార్త :** ఆరోగ్యవంతమైన జీవనానికి వ్యాయామం తప్పనిసరి అవసరమని శంకర్‌పల్లి వైల్డ్ ఫిట్ ప్రొపరేటర్ వంశీనాథ్‌రెడ్డి తెలిపారు. శనివారం శంకర్‌పల్లి పట్టణంలో హైదరాబాద్ రోడ్డులో ఉన్న జిమ్ పిట్‌నెస్ సెంటర్‌లో రావుస్ హై స్కూల్ విద్యార్థులకు వ్యాయామంపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వంశీనాథ్ మాట్లాడుతూ.... ప్రతి విద్యార్థి వ్యాయామంపై, ఆరోగ్యం పట్ల ప్రతిరోజు శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో జిమ్ పిట్‌నెస్ కోచర్లు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత అందరి బాధ్యత



స్వచ్ఛత ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, నాయకులు

**జిల్లెడు చౌదరిగూడ, నవంబర్19, (ప్రభాతవార్త):** గ్రామాలలోని ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగ ఉంచుకోవడంతో పాటు స్వచ్ఛతను కాపాడాల్సిన భాద్యత అందిరిపై ఉందని ఎంపీడీఓ మహేష్‌బాబు అన్నారు. శనివారం స్వచ్ఛ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో పాటించాల్సిన సూచనలను ర్యాలీ ద్వార ప్రజలకు తెలియజేశారు. అనంతరం ఎంపీడీఓ మాట్లాడుతూ గ్రామాలను పరిశుభ్రంగ తయారు చేసేందుకు ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని అన్నారు. గ్రామస్తులందరు ఐఖ్యంగా ఉంటేనే గ్రామాలు పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందుతాయని అన్నారు. ప్రభుత్వం నుంచి వస్తున్న ఆదవేశాల ప్రకారం గ్రామాల్లో పనులు చేపడుతున్నట్లు ఆయన వివరించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులందరికి అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ ప్రవల్లిక, సర్పంచ్ గూడ వెంకటస్వామి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు హాఫీజ్, కో ఆప్షన్ మెంబర్ నర్సింగరావు, పడకంటి వెంకటేష్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ అవార్డు పొందిన దళిత అణిముత్యాలు



జాతీయ అవార్డు పొందినవారిని సన్మానిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

**కొత్తూర్, నవంబర్ 19, ప్రభాతవార్త :** నేషనల్ అవార్డు పొందిన దళిత అణిముత్యాలను ఇన్ముల్‌నర్వలో ఎమ్మార్పీఎస్ నాయకులు అచ్చకుడు సన్మానించారు. అటు సామాజిక సేవల్లో.... ఇటు పాత్రికేయ వృత్తిలో సేవలందిస్తు ఎంతోమంది జీవితాల్లో వెలుగులు నింపిన నందిగామ మండల కేంద్రానికి చెందిన దార యాదయ్యకు జాతీయ విద్యారత్న అకర్టు, రంగాపూర్ గ్రామానికి చెందిన కొంగర అర్జును సేవరత్న అవార్డు రావడం గర్వకారణమని కొత్తూర్ మండల ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రవికుమార్ అన్నారు. కొత్తూర్ మండలం ఇన్ముల్‌నర్వ గ్రామంలో తన వ్యవసాయ క్షేత్రంలో నేషనల్ అవార్డు గ్రహీతలను ఘనంగా సన్మానించారు. న్యూ జిల్లాలో జరిగిన 3వ కాన్ఫరెన్స్ ప్రత్యేక సమావేశంలో బీఎస్ వ్యవస్థాపకులు, జాతీయ అధ్యక్షుడు నల్లాలి రాధాకృష్ణ చేతుల మీదుగా ఇరువురికి అవార్డులు అందజేయడం అభినందనీయమన్నారు. నిరుపేద దళిత కుటుంబంలో పుట్టి కష్టాలు, కన్నీళ్లు ఎదుర్కొని ఇంతంత వటుడింతై అన్నట్లుగా ఎదిగిన మాదనం, అర్జున్‌లకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరెన్నో అవార్డులు పొంది సమాజ సేవలో రాణించి ఉన్నతులుగా ఎదగాలన్నారు. ఈసన్మాన కార్యక్రమంలో కొత్తూర్ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు గణేష్ తదితరులు ఉన్నారు.

# రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలి : మోహన్‌రెడ్డి



గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధి ఆయోధ్య చౌరస్తా వద్ద శిలాపలకానికి పాలాభిషేకం చేసిన బిజెపి నాయకులు

**మేడ్చల్, నవంబర్ 19. ప్రభాతవార్త :** బిటి రోడ్డు వేయడానికి కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి శంఖుస్థాపన చేసి పది నెలలు గడిచినా.. ఇంతవరకు పనులు మాత్రం ప్రారంభించకపోవడం విడ్డూరంగా ఉందని బిజెపి మేడ్చల్ అసెంబ్లీ కన్వీనర్ మోహన్‌రెడ్డి అన్నాడు. మేడ్చల్ మండలం గుండ్లపోచంపల్లి మున్సిపాలిటి పరిధిలోని ఆయోధ్య క్రాస్ రోడ్డు వద్ద పది నెలల క్రితం రోడ్డు మంత్రి శంఖుస్థాపన శిలాపలకానికి మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు ఉషిగారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ద్వంసమైన రోడ్డులో బీటీ వేయడానికి ఈ సంవత్సరం ఫిబ్రవరి 28న మంత్రి శంఖుస్థాపన చేసినా పనులు మాత్రం చేపట్టకపోవడంతో ప్రయాణికులు వాహన దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆరోపించాడు. ఆయోధ్య చౌరస్తా నుంచి ఇటు కొంపల్లి వరకు, అటు అయోధ్య చౌరస్తా నుండి కండ్లకోయ వరకు రోడ్డు పూర్తిగా గుంతల మయంగా మారిందని, ఈ విషయంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గుండ్లపోచంపల్లి మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో బిజెపి కౌన్సిలర్లు పలుమార్లు మొరపెట్టుకున్నా పలితం లేదని అన్నాడు. అధికారులు, ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించి ప్రజా సమస్యను పట్టించుకుని రోడ్డు పనులు వెంటనే చేపట్టాలని ఆయన డిమాండ్ చేశాడు. ఈ కార్యక్రమంలో బిజెపి మున్సిపల్ ప్రధాన కార్యదర్శి అర్జున్ బాబు, నాయకులు మాలిగా అశోక్, ముఖిడిగల మహేష్, శ్రీనివాస్, యాదగిరి, సందీప్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## యాచారంలో స్వచ్ఛత రన్



యాచారంలో స్వచ్ఛతా రన్ నిర్వహిస్తున్న దృశ్యం

**యాచారం, నవంబర్ 19 ప్రభాతవార్త :** వరల్డ్ టాయిలెట్ డే సందర్భంగా శనివారం యాచారం మండల కేంద్రంలో స్వచ్ఛతా రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి, ప్రధానోపాధ్యాయుడు తిరుపతి, పంచాయితీ కార్యదర్శి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఏఐటియుసి రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

-ఏఐటియుసి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామస్వామి పిలుపు



మల్కాపూర్‌లోని గ్లాస్ కంపనీ ముందు ఎఐటియుసి మహసభలను వాల్ పోస్టర్‌ను విడుదల చేస్తున్న ఏఐటియుసి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామస్వామి

**చేవెళ్ళ, నవంబర్ 19, ప్రభాతవార్త**

ఈ నెల 27, 28, 29వ తేదిలలో భువనగిరి జిల్లాలోని యాదగిరిగుట్టలో నిర్వహించే రాష్ట్ర ఏఐటియుసి మూడవ సభలను విజయవంతం చేయాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామస్వామి పిలుపునిచ్చారు. శనివారం చేవెళ్ల మండలం మల్కాపూర్ శివారులోని అనెక్స్ గ్లాస్ కంపనీ ముందు కార్మికులతో కలిసి ఏఐటియుసి మహసభలను విజయవంతం చేయాలని కోరుతూ వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగాఏఐటియుసి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామస్వామి మాట్లాడుతూ గతంలో పోరాటం చేసి సాధించుకున్న 44 రకాల కార్మిక చట్టాలను రద్దు చేసి కార్పోరేట్ శక్తులకు తలకి నాలుగు లేబర్ కోడ్ల్‌గా మార్చారన్నారు. తెలంగాణ రాష్ట్రానికి లోటు బడ్జెట్ భర్తీ చేయడానికి నీతి అయోగ్ సూచించిన 24 వేయిల కోట్లు మంజూరు చేయడం లేదన్నారు. సహసభలు మూడు రోజులు జరుగుతాయన్నారు. మొదటి రోజు కార్మిక ప్రదర్శన బహిరంగ సభ ఉంటుందన్నారు. రెండవ రోజు డెలిగేట్ సెక్షన్ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, మండల కార్యదర్శి శివయ్య, మండలాల కార్యదర్శి సత్తిరెడ్డి, గ్లాస్ కార్మికులు జైపాల్‌రెడ్డి, మహేష్, ప్రశాంత్, మహేందర్, శ్రీకాంత్, మాధవరెడ్డి, మల్లారెడ్డి, ఎర్ర బాలయ్య, శ్రీను, రంజీత్‌కుమార్ పురుషోత్తం, రాజు తదితరులు పాల్గొన్నారు.

### సిసి రోడ్డు, డ్రైనేజీ పనులను పరిశీలించిన టిఆర్ఎస్ నేతలు

**కొడంగల్ రూరల్, నవంబరు 19 (ప్రభాతవార్త):** సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులను ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి ఆదేశానుసారం టీఆర్ఎస్ నాయకులు శనివారం పరిశీలించారు. కొడంగల్ మున్సిపాలిటిలోని తాండూర్ మెయిన్ రోడ్డు నుంచి సన్‌సిటి కాలనీలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వరకు జరుగుతున్న పనులను మున్సిపల్ కౌన్సిలర్ మధుయాదవ్, మాజీ సర్పంచ్ రమేష్‌బాబు, డాక్టర్ నవాజ్, రమేష్‌బాబు, దస్తప్ప తదితరులు పరిశీలించారు. 430 మీటర్ల మేర సీసీ రోడ్డు, 200 మీటర్ల మేర డ్రైనేజీ నిర్మాణ పనులను చేపట్టడం జరిగిందని తెలిపారు. పనులు వేగవంతంగా కొనసాగుతుండటంతో త్వరలోనే పూర్తి కానున్నట్లు తెలిపారు.



సన్‌సిటి కాలనీలో సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న టీఆర్ఎస్ నాయకులు

## గ్రామాలాభివృద్ధికి తనవంతు కృషి



సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న జడ్పీటీసీ

**షాబాద్, నవంబర్ 19, ప్రభాతవార్త :** గ్రామాలాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని షాబాద్ జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి తెలిపారు. శనివారం షాబాద్‌లో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... షాబాద్‌లో సీసీ రోడ్లు, మంచినీటి సరఫరా తదితర మౌలిక సదుపాయాలు కల్పిస్తూ ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. షాబాద్ గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ తమ్మలి సుబ్రమణ్యేశ్వరీరవీందర్, నాయకులు జడల రాజేందర్‌గౌడ్, నక్క శ్రీనివాస్‌గౌడ్, మధుసూదన్‌రెడ్డి, తొంట వెంకటయ్య, గడ్డం చంద్రయ్య, మంగలి శివకుమార్, సత్యనారాయణ, గౌరీశ్వర్, ముక్రమ్ ఖాన్, వార్డు సభ్యులు, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

### ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరిని ఆదుకుంటాం

**షాబాద్, నవంబర్ 19, ప్రభాతవార్త :** ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరిని ఆదుకుంటామని జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి తెలిపారు. పెదవేడు తాండకు చెందిన సరితారాందాస్ కూతురు శైలజ ఎడమకాలు విరగడంతో ఎమ్మెల్యే కాలె యాదయ్య చొరవతో మంజూరైన రూ. 1లక్ష ఎల్‌వోసితో పాటు తాను సొంతంగా రూ. 10వేల ఆర్థిక సహాయం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరిని ఆదుకుంటామని, శైలజకు మరిన్ని వైద్య సేవల కోసం అవసరమైన సహకారం అందిస్తామన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌గౌడ్, నర్సింహ్మారెడ్డి, శ్రీరాంరెడ్డి, ఆశోక్, దేవేందర్‌రెడ్డి, ప్రసాద్, మల్లారెడ్డి, రాజేందర్‌రెడ్డి, సర్పంచ్ మహేందర్‌రెడ్డి ఉన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**షాబాద్, నవంబర్ 19, ప్రభాతవార్త :** ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ అభ్యర్థి చెన్నకేశవరెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని షాబాద్, హైతాబాద్, తాళ్లపల్లి, పోతుగల్, కేజీబీవీ పాఠశాలలో ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ వస్తుందని, సీపీఎస్ రద్దుకు ప్రభుత్వం అనుకూలంగా ఉందన్నారు. పీఈటీల అప్‌గ్రెడేషన్, 317 జీవో సమస్యలు త్వరలోనే పరిష్కారమవుతాయన్నారు. ఉపాధ్యాయుల అన్ని సమస్యలు పరిష్కరించడానికి పీఆర్టీయూ సంఘం ముందుంటుందన్నారు. ఈకార్యక్రమంలో పీఆర్టీయూ జిల్లా అధ్యక్షులు గోవర్ధన్ యాదవ్, ప్రధాన కార్యదర్శి మహేందర్‌రెడ్డి, మండల అధ్యక్షులు సుదర్శన్, గౌరవ అధ్యక్షులు యాదయ్య, ప్రధాన కార్యదర్శి కృష్ణ, నాయకులు నారాయణగౌడ్, కృష్ణారెడ్డి, హన్మంత్, శ్రీనివాస్‌రెడ్డి, బందయ్య, రాజేశ్వర్‌రెడ్డి, సుదర్శన్, శ్రీధర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, డేవిడ్‌రెడ్డి, జయరాజ్, రవీందర్‌రెడ్డి, ఆనంద్, తిర్మలేష్, వేణుగోపాల్, శ్రీనివాస్, జంగయ్య, చందు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న చెన్నకేశవరెడ్డి

## దేవాలయం అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి

-ఆలయంలో ప్రతి రోజు దూప నైవేద్యం ప్రారంభం
-దామరిగిద్ద సర్పంచ్ మలిపెద్ది వెంకటేశం గుప్తా




దామరిగిద్ద శ్రీ సీతారామచంద్రా స్వామి దేవాలయంలో పూజలు ప్రారంభించిన అలయంలో ప్రతి రోజు దూప నైవేద్యం ప్రారంభం దామరిగిద్ద సర్పంచ్ మలిపెద్ది వెంకటేశం గుప్తా, ఆలయ ధర్మ కర్తలు

**చేవెళ్ళ, నవంబర్ 19, ప్రభాతవార్త**

దామరిగిద్ద గ్రామంలోని శ్రీ సితారామచంద్రా స్వామి దేవాలయం అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని దామరిగిద్ద సర్పంచ్ మలిపెద్ది వెంకటేశం గుప్తా పిలుపునిచ్చారు. శనివారం దామరిగిద్ద గ్రామంలోని శ్రీ సితారామచంద్రా స్వామి దేవాలయంలో పూజలను అలయ దర్మకర్తలు, గ్రామ పెద్దలతో కలిసి మళ్లీ ప్రారంభించారు. ఈ సందర్భంగా అలయంలో ప్రతి రోజు దూప నైవేద్యం ప్రారంభం దామరిగిద్ద సర్పంచ్ మలిపెద్ది వెంకటేశం గుప్తా మాట్లాడుతూ ఎళ్ల తరబడి దామరిగిద్ద శ్రీ సీతారామచంద్రా స్వామి దేవాలయంలో పూజలు జరుగడంలేదని, ఎప్పటి నుంచో దూప దీప నైవేద్యంకు నోచుకోవడంలేదన్నారు. అలయం పూర్వ వైభవంకు గ్రామస్తులు ప్రతి ఒక్కరుసహకరించాలన్నారు. ప్రతి రోజు శ్రీ సీతారామచంద్రా స్వామి దేవాలయంలో దూపదీప నైవేద్యంతో పాటు పూజ కార్యక్రమాలు చేపడుతామన్నారు.

గ్రామంలోని అలయానకి ఎంతో చరిత్ర ఉందని, చరిత్ర గల అలయంను అభివృద్ధి చేసుకోవాల్సిన భాద్యతం గ్రామస్తులపైన ఉంద న్నారు. ఎంతో పూరతన అలయంను అభివృద్ధి చేసేం దుకు దాతలు ముందుకు రావాలని సూచించారు.

**PUBLIC NOTICE**

The General Public hereby informed that **THONDAPALLY SHIVA LINGAM S/O. THONDAPALLY PRABHAKAR,** aged about 40 years, Occ. Agriculture, R/o. H.No.4-122, Gunjalpahad Village, Jeeledchowdarguda Mandal, Ranga Reddy District., has approached the Shriram City Union Finance Ltd., Chandanagar Branch, Hyderabad by put his documents by way of mortgage in respect of Schedule of Property to secure the future Liability towards Loan amount. If any person or person's having any objections, Right, claim, title, interest over the Schedule of Property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned **THONDAPALLY SHIVA LINGAM S/O. THONDAPALLY PRABHAKAR,** and no claim or no objection of any kind thereafter will be entertained.

**SCHEDULE OF THE PROPERTY**

All that the Open Plot No.71B, admeasuring 150.0 Sq.Yds., in Sy.No.245/P & 246, L.P.No. 75/99, Vasavi Vencher, Situated at Shadnagar Town and Municipality, Farooqnagar Mandal, Ranga Reddy District, and bounded by: **NORTH :** 40' Wide Road, **SOUTH :** Plot No. 74B, **EAST :** Plot No.71C, **WEST :** Plot No.71A.

Sd/-R.VENKATESHWAR RAO B.A., L.L.B., Advocate, & Panel Advocate of SHRIRAM CUFL. 5-3-29, Near Ramalayam Temple, Kukatpally, Hyderabad – 72. Cell.: 8519985749, 9391093566. Email Id: Venkateshwarraoadv@gmail.com

## సిఎం సహాయనిధి పేదలకు వరం



**పరిగి నవంబర్19,ప్రభాతవార్త :**
నిరుపేదల సిఎం సహాయనిధి వరంగా మారిందని ఎమ్మెల్యే మహేష్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం పరిగి నియోజకవర్గంలోని పరిగి,పోడూరు, దోమ, కుల్కచర్ల,చౌడపూర్ మండలాలకు చెందిన 96మంది లబ్ధిదారులు మంజూరైన సిఎం రిలీఫ్ చెక్కులను ఎమ్మెల్యే మహేష్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఆపదలో ఉన్న ప్రతి ఒక్క నిరుపే సిఎం సహాయని పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కులకచర్ల మండల రైతు సమితి అధ్యక్షుడు కెబి రాజు,కుల్కచర్ల మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు శేరి రాంరెడ్డి,జనార్ధన్ రెడ్డి,ఎంపిటిసి రఘు,ఉప సర్పంచ్ దామోదర్ రెడ్డి,వెంకటేశం,మాజీ సర్పంచ్ బాలయ్య,శ్రీనివాస్ రెడ్డి,తిరుపతి బిచ్చన్న బాబె పాల్గొన్నారు.

## కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన మనోహర్ రెడ్డి



**చౌడపూర్ నవంబర్19,ప్రభాతవార్త :**
మండల పరిధిలోని మక్తా వెంకటాపూర్ తండాకు చెందిన ఎల్హెచ్పిఎస్ రాష్ట్ర నాయకులు పులి రాములు తండ్రి ధర్మ్యా నాయక్ అనారోగ్య కారణాల వల్ల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న డిసిసిబి చైర్మన్ మనోహర్ రెడ్డి వెంకటాపూర్ గ్రామానికి చేరుకుని ధర్మ నాయక్ పార్థివదేహానికి నివాళులర్పించి,అంత్యక్రియల నిమిత్తం పదివేల రూపాయలు ఆర్థిక సాయాన్ని బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యకర్తలకు అండగా ఉంటానని ,కుటుంబ సభ్యులకు మనోహర్ రెడ్డి ధైర్యం చెప్పారు. నివాళులర్పించిన వారిలో జడ్పిటిసి రాందాస్ నాయక్,పిఎసిఎస్ వైస్ చైర్మన్ నాగరాజు, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు రామ్ లాల్,నాయకులు చిలుకల శంకర్, మొగులయ్య,వెంకట్,కృష్ణ గౌడ్,తదితరులు ఉన్నారు.

## శంకర్‌పల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తా



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**శంకర్‌పల్లి, నవంబర్ 19, ప్రభాతవార్త :**
నూతనంగా ఏర్పడ్డ శంకర్‌పల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి తన శయశక్తులా కృషి చేస్తానని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య తెలిపారు. శనివారం శంకర్‌పల్లి మున్సిపాలిటీ సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... శంకర్‌పల్లి పట్టణంలో రోజురోజుకు జనాభా పెరుగుతోందని, దానికి అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనకు పాటుపడాలన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ సాత విజయలక్ష్మిప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ....శంకర్‌పల్లి మున్సిపాలిటీకి అధిక నిధులు కేటాయించి అభివృద్ధి సహకరించాలని ఎమ్మెల్యేను కోరారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జ్ఞానేశ్వర్, మున్సిపల్ వైస్ చైర్మెన్ బి.వెంకటరాంరెడ్డి, కౌన్సిలర్లు సంతోష్‌రాథోడ్, పార్శి రాధ బాలకృష్ణ, శ్వేతాపాండురంగారెడ్డి, గోపాల్, లక్ష్మమ్మరాంరెడ్డి, అశోక్, శ్రీనాథ్‌గౌడ్, రాములు, చంద్రమౌళి, నూర్జహాన బేగం, కోఆప్షన్ వెంకట్‌రెడ్డి, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## పేదలకు అండగా కెఎస్ఆర్ ట్రస్ట్

**కుల్కచర్ల నవంబర్19,ప్రభాతవార్త :** నిరుపేదలను గుర్తించి వారికి సహకారాలు అందించడమే లక్ష్యమని కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిదిలోని చాపలగూడెం గ్రామ పంచాయతీలో పెరాలసిస్‌తో భాదపడుతున్న పగాడాల చిన్న హన్మయ్యకు ఆయన 5000 రూపాయల ఆర్థిక సహయం అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ అందుబాటులో లేకపోవడంతో ట్రస్టు సభ్యులు చాపలగూడెం సర్పంచ్ గండి లక్ష్మన్,కుల్కచర్ల మాజి సర్పంచ్ జానకిరాం కలిసి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చైర్మన్ అందుబాటులో లేకపోయినా పేదలను గుర్తించి మానవతా దృక్పదంతో సహయం అందించాలని కోరారని వారు తెలిపారు. అనారోగ్యంతో బాదపడుతున్న కానమోని లక్ష్మికి కూడా ఆయన 5000 రూపాయలు అందజేశారని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ నాయకులు మొగులయ్య,బసయ్య,బా లయ్య,కృష్ణ,సత్యయ్య,చాపల అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## మానసిక, శారీరక హింసలు చేస్తే శిక్షలు తప్పవు : ఎస్సై విటల్ రెడ్డి

**పరిగి నవంబర్19,ప్రభాతవార్త :**
బాలలకు రక్షణ సంరక్షణ కల్పించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ,బాలలను లైంగిక,మానసిక ,శారీరక హింసలకు గురిచేస్తే చట్టపరమైన శిక్షలు తప్పవని పరిగి డిప్యూటీ తహసీల్దార్ నరసింహా రెడ్డి,ఎస్ఐ విట్టల్ రెడ్డి అన్నారు. శనివారం చైల్డ్ లైన్ 1098 ఆధ్వర్యంలో బాలల హక్కుల వారోత్సవాలు భాగంగా పరిగి పట్టణంలో బాలలపై లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా కళాశాలల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం గ్లోబల్ కాలేజ్‌లో విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...బాలల మొబైల్ ఫోన్లు ఎక్కువ వాడటం వలన చెడు వ్యసనాలకు బానిసలు అవుతున్నారని అన్నారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయులు,ఫోన్లు వాడకంపై విద్యార్థులకు కౌన్సిలింగ్ చేయాలని కోరారు. ఐసిడిఎస్ సిడిపిఓ ప్రియదర్శిని మాట్లాడుతూ..18 సంవత్సరాలలోపు బాలికలకు పెళ్లిళ్లు చేసిన,సహకరించిన వారిపై బాల్య వివాహ నిషేద చట్టం ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. చైల్డ్ లైన్ జిల్లా కో ఆర్డినేటర్ శ్రీనివాస్ మాట్లాడుతూ.... బాలల హక్కులకు భంగం కలిగించకుండా వారి హక్కులను పొందే విధంగా సహకరించాలని కోరారు. బాలలకు ఎలాంటి సమస్యలు ఉన్న చైల్డ్ లైన్ 1098,షీ టిం 181,డయల్ 100లకు ఫోన్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో షి టీమ్ ఇంచార్జీ నర్సింలు,ఐసిపిఎస్ సోషల్ వర్కర్ షఫీ, జెఎసి కన్వీనర్ ముకుంద నాగేశ్వర్,గ్లోబల్ కాలేజ్,ప్రిన్సిపాల్,ఎస్‌డి ముజీబ్,చైల్డ్‌లైన్ కౌన్సిలర్ రామేశ్వర్,ప్రతినిధులు, రాములు,వెంకటేష్, యాదయ్య,నర్సింలు, రామచంద్రయ్య,సంజమ్మ,దేవ కుమారి,పాల్గొన్నారు.



పాల్గొన్న విద్యార్థుల దృశ్యం

# తెలంగాణ తెచ్చుకున్నది కుటుంబ పాలన కోసం కాదు

**- మాజీ ఎంపి, బిజెపి జాతీయ నాయకుడు ఏపీ జితేందర్‌రెడ్డి**
**- పల్లెల్లో బీజేపీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు**



బీజేపీ జెండాను ఆవిష్కరిస్తున్న బీజేపీ నాయకులు

**షాద్‌నగర్, నవంబర్ 19, (ప్రభాతవార్త) :**
ఎందరో త్యాగమూర్తుల త్యాగఫలంగా పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో నేడు కుటుంబ పాలన కొనసాగుతుందని, రాబోయే రోజుల్లో ఈ కుటుంబ పాలను తరిమికొట్టి ప్రజలకు న్యాయ పాలన అందించాలనే ముఖ్య ఉద్దేశంతోనే బీజేపీ పార్టీ పని చేస్తుందని మాజీ ఎంపీ, బీజేపీ జాతీయ నాయకుడు ఏపీ జితేందర్‌రెడ్డి అన్నారు. శనివారం షాద్‌నగర్ నియోజకవర్గం కేశంపేట మండలంలోని చౌలపల్లి, బోదనపల్లి గ్రామాలల్లో బీజేపీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీ ఏపీ జితేందర్‌రెడ్డి హాజరై నియోజకవర్గ ఇంఛార్జ్ శ్రీవర్ధన్‌రెడ్డి, సీనియర్ నాయకుడు అందెబాబయ్య, విష్ణువర్ధన్‌రెడ్డి, తదితరులతో కలిసి పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేవలం కుటుంబ పాలన కోసం, కుటుంబ అభివృద్ధి కోసం తెలంగాణ తెచ్చుకోలేదని, ప్రజల అభివృద్ధి కోసం ఈ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించామని ఆయన గుర్తు చేశారు. నీ కూతురుని ఇంకా ఎంతమంది ఇళ్ల పైన దాడులు చేయిస్తావు కేసీఆర్ అని ఆయన ప్రశ్నించారు. నీ ఉడత ఉపులకు బీజేపీ పార్టీ బయపడదని, గతంలో పాలమూరులో నా ఇంటిపైన దాడి చేయించి ఏం చేశావని, రాబోయే రోజుల్లో తప్పకుండా కేసీఆర్ కుటుంబాన్ని జైలుకు పంపించడం ఖాయమని ఆయన అన్నారు. కేంద్రంలో నరేంద్రమోడీ అవినీతి రహిత సుపరిపాలన కొనసాగిస్తున్నారని అన్నారు. అదేవిధంగా శ్రీవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ... బీజేపీ పార్టీ ఉద్యమాలకు ఊపిరిగా నక్సలైట్ల తూటాలకు ఎదురెల్లిన సహసోపేత నిక్కాసైన కార్యకర్తలను నాయకులను కలిగిన పార్టీ బీజేపీ పార్టీ అని ఆయన పేర్కొన్నారు. టీఆర్ఎస్ పార్టీ మోచేతి నీళ్లు తాగే చెంచాగాళ్లు బీజేపీ నాయకుల ఇళ్లపైన దాడి చేయడం హేయమైన చర్య దమ్ముంటే ప్రజా క్షేత్రంలో తెలుచుకోవాలని, రోజురోజుకూ బీజేపీ పార్టీ బలపడటాన్ని జీర్ణించుకోలేక ఇలాంటి పిరికిపందా చర్యలకు పాల్పడుతున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు వంశీకృష్ణ, భాస్కర్‌రెడ్డి, ఎంకనోళ్ల వెంకటేష్, మురళీ, మోహన్‌సింగ్, మహేందర్‌రెడ్డి, సుధాకర్‌అప్ప, మాణిక్యం, పాండురంగారెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, ఆకుల ప్రదీప్, బోయ ఆశోక్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలకు ఆకర్షితులై టిఆర్ఎస్ చేరికలు : ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి



**పరిగి నవంబర్19,ప్రభాతవార్త :**
పరిగి మండలం సుల్తాన్ పూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ,జిల్లా కాంగ్రెస్ నాయకుడు సుభాష్ రెడ్డి తనయుడు పృధ్వి రాజ్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు ,కార్యకర్తలు 300మంది శనివారం పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి మాట్లాడుతూ...తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు నచ్చి,పార్టీలో భాగమై ప్రజలలోకి పథకాలను తీసుకోపోవడానికి మేము సైతం పని చేస్తామని టిఆర్ఎస్‌లోకి రావడం సంతోషం అని పార్టీ కోసం అందరం కలిసి కట్టుగా పని చేసి ప్రజల అభివృద్ధికి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పరిగి ఎంపిపి కరణం అరవింద్ రావు,పరిగి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్,సింగిల్ విండో చైర్మన్ శ్యామ్‌సుందర్ రెడ్డి,సింగిల్ విండో వైస్ చైర్మన్ భాస్కర్,ఎంపిటిసి వెంకట్రాం రెడ్డి,సర్పంచ్,తదితరులు పాల్గొన్నారు.

**పార్టీలో చేరిన వారు :** మాజీ ఎంపిటిసి కొప్పు క్రిష్టయ్య,మాజీ సర్పంచ్ కుర్వ నర్సింహులు,మాజీ ఉప సర్పంచ్ ప్రదీప్ రెడ్డి,నర్సింహులు,వార్డు మెంబర్లు లక్ష్మి,ప్రవీణ్ రెడ్డి,మాజీ వార్డులు కే.మారుతి ,పాండు నాయక్,బి. శ్రీనివాస్, కొప్పు రవి,గొల్ల సింహం,నాయకులు పృధ్వి రాజ్ రెడ్డి,ఎండి రహీం, జబ్బాన్, కుర్ర వెంకటయ్య,తదితరులు చేరారు.

## నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

**కొత్తూర్, నవంబర్ 19, ప్రభాతవార్త :**
రాష్ట్రం ఏర్పడితే విద్యుత్ సంక్షోభం వచ్చి తెలంగాణ అంధకారంలో ఉండిపోవాల్సి వస్తుందని సమాఖ్యపాలకులు అసెంబ్లీ సాక్షిగా అన్నారని షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యాయాదవ్ తెలిపారు. సమాఖ్య పాలకుల మాటలను పటాపంచలు చేస్తూ సీఎం కేసీఆర్ విద్యుత్ రంగంలో రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా నిలిపారన్నారు. శనివారం కొత్తూర్ మున్సిపాలిటి పరిధిలోని కుమ్మరిగూడలో మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్యదేవేందర ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అంజయ్యాయాదవ్ పాల్గొని నూతన 100కెవి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....రైతులు సరైన విద్యుత్ లేక ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొని వ్యవసాయానికి పంటలు ఎండుతుంటే రోడ్లెక్కి ధర్నాలు చేశారు. బిందె నీటి కోసం మహిళలు గంటల తరబడి నిలబడ్డారు. కరెంట్ లేక హరిగోష పడ్డారు. కానీ 8ఏళ్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాలంలో టీఆర్ఎస్ ప్రభుత్వం సీఎం కేసీఆర్ నేడు 24గంటల ఉచిత విద్యుత్ ఇస్తూ రాష్ట్రంలో, జిల్లా క్షణకాలంలో పోకుండా కరెంట్ పోకుండా కరెంట్ కష్టాలు తీర్చిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా వైస్ చైర్మెన్ ఈట గణేష్, దోలి రవి, ఎమ్మె సత్యనారాయణ, కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్, మాధవిగోపాల్‌గౌడ్, తిమ్మాపూర్ ఎంపీటీసీ చింతకింది రాజేందర్ గౌడ్, బ్యాగరి యాదయ్య, కమ్మరి జనార్దన్, సాయికృష్ణ, ఏఈ బిక్షపతి, వెంకటేష్, ఆంజనేయులు, ప్రవీణ్, రంగారెడ్డి జిల్లా రైతు సంఘం అధ్యక్షులు లక్ష్మారెడ్డి, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

# మత్స్యకారులు అభివృద్ధి చెందాలి : ఎంపిపి శీనివాస్‌రెడ్డి



కోట్‌పల్లి ప్రాజెక్టులో రొయ్యలు,చేప పిల్లలను వదులుతున్న ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్‌కమిటీ చైర్మన్ ఉప్పరి మహేందర్,

**కోట్‌పల్లి, నవంబర్ 19 ప్రభాతవార్త;**
చేపలను పెంచి మత్స్యకారులు అభివృద్ధి చెందాలని కోట్‌పల్లి ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గారి చొరవతో తాండూర్ శాసనసభ్యులు పైలెట్ రోహిత్‌రెడ్డి గారి ఆదేశాల ప్రకారం కోటపల్లి ప్రాజెక్టులో శనివారం నాడు 524400 రొయ్యలు,చేప పిల్లలు మత్స్య సహకార సంఘం అధ్యక్షులు రావిరాల ఆనంద్ మరియు జిల్లా ఫిషరీష్ అధికారులు వదలారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, కోటపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పరి మహేందర్, హాజరై కోట్‌పల్లి ప్రాజెక్టులో చేపలను వదిలారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు మత్స్యకారులు ఆర్థికంగా అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలని సంకల్పంతో చెరువులలో రొయ్యలు, చేప పిల్లలు ప్రభుత్వం ద్వారా ఫ్రీగా అందివ్వడం జరుగుతుందన్నారు. వీటిని ఉపయోగించుకొని సంపాదన కాపాడుకొని మత్స్యకారులు చేపలు రొయ్యలు పట్టుకొని ఆర్థికంగా బలపడాలని ఫ్రీ సీడును అందివ్వడం జరుగుతుందన్నారు. తాండూర్ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి గారు తాండూర్ ప్రాంతంలో ఉన్న మత్స్యకారులు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వినియోగించుకుని అభివృద్ధి చెందాలని ఈరోజు కోటపల్లి చెరువులో వారి ఆదేశాల ప్రకారం రొయ్యలు వదిలేయడం జరిగిందని వారు పేర్కొన్నారు, కార్యక్రమంలో కొత్తపల్లి సర్పంచ్ గోడ్డలి మల్లయ్య, బుగ్గాపురం వెంకటేశం, శీను నాయక్, జిల్లా ఫిషరీస్ అధికారులు చరితరెడ్డి, పూర్ణ మరియు మత్స్యశాఖ డైరెక్టర్లు సాయిబ్రామ్, సత్తయ్య, మొగులయ్య, బిచ్చయ్య, మక్బూల్, రామచంద్ర, తదితరులు పాల్గొన్నారు. సంబంధిత అధికారులు ప్రజా ప్రతిని ధులు తదితరులు పాల్గోన్నారు.

## బెదిరింపులకు భయపడేది లేదు

**-బిజెపి నాయకుడు ప్రేమ్‌దాస్**



విలేకరుల సమావేశంలో పాల్గొన్న బిజెపి నాయకులు

**మేడ్చల్, నవంబర్ 19. ప్రభాతవార్త :**
ప్రభుత్వ పథకాలు పాలనాధికార అనుచరులకు, అదే విదంగా టీఆర్ఎస్ కార్యకర్తలకే ఇస్తున్నారని, సిఎం రిలీఫ్ ఫండ్ పథకం డబ్బులు వారికి కావాల్సిన వారికే ఇస్తున్నారని ప్రశ్నించినందుకు టీఆర్ఎస్ ముసుగులో కొంతమంది వ్యక్తులు బెదిరింపు ఫోన్ కాల్ చేస్తున్నారని మేడ్చల్ పట్టణ బిజెపి నాయకుడు ప్రేమ్ దాస్ అన్నాడు. మేడ్చల్‌లోని బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మేడ్చల్ ప్రాంతంలో ప్రభుత్వ పథకాలు సక్రమంగా అమలు చేయకపోవడంతో ఇతర ప్రాంతాల కంటే పథకాలు అమలులో మేడ్చల్ వెనుకబడిందని అరోపించాడు. అదే విదంగా సీఎం రిలీఫ్ ఫండ్ పథకం విషయంలో ప్రశ్నించినందుకు వస్తున్న బెదిరింపులకు బయపడేది లేదని ప్రజల తరపున పోరాడుతామని అన్నాడు. ఈ కార్యక్రమంలో బిజెపి మున్సిపల్ ఉపాద్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు రాగం అర్జున్, మున్సిపల్ బిజెవైఎం అధ్యక్షుడు కానుకంటి వంశీ, నాయకులు విజయ్, వినోద్, రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### కండువాలు కప్పడం మానుకుని అభివృద్ధి చేయాలి

**మేడ్చల్, నవంబర్ 19. ప్రభాతవార్త :** బిజెపి పార్టీ సభ్యత్వం లేని బండమాదారం గ్రామ ఉప సర్పంచ్ భాస్కర్‌ను బిజెపి నాయకుడని చెప్పి మంత్రి మల్లారెడ్డి టీఆర్ఎస్‌లో చేర్చుకోవడం ఎంతవరకు సమంజసమని బిజెపి నాయకుడు ఆకుల సురేష్ అన్నాడు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తమ పార్టికి కాని వారిని బిజెపి నాయకుడని చెప్పడంలో ఆంతర్యమేమిటని, ఉప సర్పంచ్‌కు బిజెపి సభ్యత్వం ఉంట్టే చూపించాలని అన్నాడు. ఇలాంటి తతంగాలు మానుకుని ప్రజలకు ఇబ్బందికరంగా ఉన్న గుండ్లపోచంపల్లి రోడ్డును బాగుచేయాలని డిమాండ్ చేశాడు. లేని ఎడల రాయిలాపూర్ గ్రామం వద్ద నిరాహర దీక్ష చేపడుతామని హెచ్చరించాడు. కండువాలు కప్పడం మానుకుని అభివృద్ధి పనులు చేపట్టాలని అన్నాడు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగరాజు, నరేందర్, రాజు, చైతన్య, లక్ష్మణ్, కృష్ణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## దాడికి నిరసనగా బిజెపి నాయకుల రాస్తారోకో



**నాగారం నవంబర్19,ప్రభాతవార్త :**
నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ ఇంటిపైన టిఆర్ఎస్ గుండాల దాడి చేసినందుకు నిరసనగా శనివారం నాగారం మున్సిపాలిటీ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు బుద్ధవరం వేణుగోపాల్ ఆధ్వర్యంలో కార్యకర్తలతో కలిసి రాస్తారోకో చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ జడ్పిటిసి సభ్యులు మునిగంటి సురేష్ హాజరైనారు. టిఆర్ఎస్ గుండాలపై వెంటనే తెగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మున్సిపాలిటీలో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. కెసిఆర్ దిష్టిబొమ్మ కాల్చకుండా అడ్డుకున్నందుకు పోలీసులు పూర్తిగా టిఆర్ఎస్ కార్యకర్తలుగా మారిపోయారని తీవ్రంగా మండిపడ్డారు. కనీసం దిష్టిబొమ్మ కాల్చే పరిస్థితి కూడా పోలీసులు స్వేచ్ఛ ఇవ్వకపోవడం బాధాకరం అని ప్రజాస్వామ్యంలో విమర్శలు ప్రతి విమర్శలు సహజంగా ఉంటాయని కానీ బౌతిక మరియు ఇంటిపై దాడులు చేయడం సరైన పద్ధతి కాదని ఇది పూర్తి చట్టవ్యతిరేక పనులు అని విమర్శించారు. ఢిల్లీ లిక్కర్ స్కాంని తప్పదోవ పట్టించడానికి కవిత ఆడే నాటకమని తెర ముగిసి సమయం ఆసన్నమైందన్నారు. కల్వకుంట్ల కవిత మాటలు ఆమె అహంకర ధోరణికి నిలువెత్తు నిదర్శనం అని పేర్కొన్నారు. కెసిఆర్ కుటుంబం చేసే అవినీతి అక్రమాలకు కచ్చితంగా శ్రీ కృష్ణుని జన్మ స్థలానికి వెళ్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి తరిగొప్పల బలరాం,జిల్లా కార్యవర్గ సభ్యులు నక్క కిషోర్ గౌడ్,జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు రామారం మహేందర్ గౌడ్,జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి మంచాల మహేందర్, మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శులు రామక్కపేట రవిందర్ రెడ్డి,కొండబోయిన నాగరాజు యాదవ్,ఉపాధ్యక్షుడు డాక్టర్ సురేష్,కొండేటి రాంరెడ్డి,శ్రీనివాస్ గౌడ్,కార్యదర్శులు దుర్వసుల సుందర్,జూపల్లి నరేష్,భాను గౌడ్,నీరుడు మధు బాబు,అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ ఎలసాని నాగరాజ్ యాదవ్,మున్సిపాలిటీ కిసాన్ మోర్చా అధ్యక్షుడు కొండేటి లక్ష్మారెడ్డి,యువ మోర్చా అధ్యక్షుడు ఏనుగు మహేందర్ రెడ్డి,సహదేవ్ గౌడ్,మాధవ్ రావు, తీపి శ్రీనివాస్ రెడ్డి,అక్కాల సురేష్,కపిల్ తీవారి,గంద్ర కమలాకర్, మీర్జాపురం సురేష్,ప్రసాద్ గౌడ్,శ్రీకాంత్ గౌడ్,భరత్,ముదిరాజ్,మణి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## అన్నారంలో స్వచ్ఛభారత్ ప్రతిజ్ఞ



స్వచ్ఛభారత్ ప్రతిజ్ఞ చేయిస్తున్న పంచాయతీ కార్యదర్శి కృష్ణవేణీ

**కొడంగల్,నవంబర్ 19ప్రభాతవార్త**
మండల పరిధిలోని అన్నారం గ్రామంలో స్వచ్ఛభారత్ ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ టీ.అనిత అద్వర్యంలో పంచాయతీ కార్యదర్శి కృష్ణవేణీ గ్రామస్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు గ్రామంలో ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇళ్ళ ముందు మురుగునీరు నిల్వ ఉండకుండా ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయారాదని అన్నారు. ప్రతి ఒక్కరు స్వచ్ఛతకు ప్రాధాన్యత కల్పించాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్‌లు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మూఢనమ్మకాలను విస్మరించాలి

**-టీఎస్‌యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు సీహెచ్, వెంకట్‌రత్నం**



చెకుమికి సైన్స్ వాలీ పోస్టర్ విడుదల చేస్తున్న టీఎస్‌యుటీఎఫ్ జిల్లా అధ్యక్షులు సీఎచ్ వెంకట్‌రత్నం

**కోట్‌పల్లి, నవంబర్ 19, ప్రభాతవార్త;**
విద్యార్థులు తమ తమ జీవితాలుండి మూఢనమ్మకాలు తొలగించి సైన్స్ పట్ల ఆసక్తిని ఘన పరుచుకోవాలని టీఎస్ యుటిఎఫ్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు సీహెచ్ వెంకట్‌రత్నం అన్నారు. శనివారం జనవిజ్ఞాన వేదిక మరియు సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో 8,9, 10,తరగతుల విద్యార్థులకు విజ్ఞానం, వికాసం, విద్యా కోసం నిర్వహించిన చెకుమికి సైన్స్ సంబరాలు కార్యక్రమంలో భాగంగా బార్వాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ పరీక్షా నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రపంచ దేశాలు విజ్ఞానంతో ముందుకు సాగుతూ పోటీ పడుతూ తమ ప్రతిభ చాటుతున్నారన్నారు. భారతదేశంలో మాత్రం ముఢనమ్మకతోనే అభివృద్ధి అని వ్యవహరిస్తున్నరని ఇది సైన్స్ పై గొడ్డలి పెట్టు వంటిదని విద్యార్థులు చిన్న తనము నుండి సైన్ పట్ల ఆసక్తి పెంచుకొని సమాజంలో నాటుకుపోయిన మూఢనమ్మకాలు కూకటి వేళ్ళతో పెకిలించి వేసి విజ్ఞాన వంతమైన సమాజం నిర్మించుటకు చిన్న తనం.నుండి ఆసక్తి కనబర్చలని అయన పేర్కొన్నారు, ఈకార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు డి.వేణుగోపాల్,రామచంద్రయ్య,అనిత,ఫరూక్ విద్యార్థులు పాల్గొన్నారు

## ఘనంగా ఝాన్సీలక్ష్మీబాయి జయంతి



చిన్నారులతో పిఎన్‌పిఎస్ వ్యవస్తాపక అధ్యక్షుడు రాఘవేందర్‌గౌడ్

**కుల్కచర్ల నవంబర్19,ప్రభాతవార్త :**
కల్కచర్ల మండలంలో ఝాన్సిలక్ష్మిబాయి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం కుల్చర్ల మండల పరిదిలోని బండవెల్కిచర్ల రవింద్ర భారతి పాఠశాలలో 195వ లక్ష్మిభాయి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పిఎన్‌పిఎస్ వ్యవస్తాపక అధ్యక్షుడు ఘనపురం రాఘవేందర్‌గౌడ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఝాన్సిలక్ష్మిభాయి గొప్ప పోరాట యోధురాలని ఆమె స్పూర్తిని ప్రతి విద్యార్థి అవలంబించాలని ఆయన కోరారు. భావితరాలకు లక్ష్మిబాయి సేవలను అందించే విదంగా కృషి చేయాలని ఆయన కోరారు. లక్ష్మిబాయి ధైర్యసహసాలను వివరిస్తూ జీవితంలో ఎదురయ్యే ప్రతి సమస్యను ధైర్యంగా ఎదుర్కోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ అబ్దుల్ పాష,యాజమాన్య కమిటి చైర్మన్ వెంకట్‌రాములు,ఉపాధ్యాయ బృందం వెంకటయ్య. మొగులయ్య, నరసింలు. ఆంజనేయులు. మహేష్, మమత మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ దైవచింతన అలవర్చుకోవాలి

**-డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డి**



అయ్యప్ప స్వామి పడిపూజలో పాల్గొన్న డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డి

**కుల్కచర్ల నవంబర్19,ప్రభాతవార్త;**
మానసిక ప్రశాంతతకు ప్రతి ఒక్కరూ దైవ చింతన అలవర్చుకోవాలని ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. శనివారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో స్థానిక సర్పంచ్ సౌమ్య వెంకట్‌రాంరెడ్డి నిర్వహించిన పాలమూరు గురుస్వామి ఈశ్వర్ ఆద్వర్యంలో అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప ఆలయ అభివృద్ధికి విశేసంగా కృషి చేసి ప్రతి ఏటా మహ పడిపూజ కార్యక్రమాలతో పాటు అన్నదానం నిర్వహిస్తున్న సర్పంచ్ దంపతులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాముల భజన కీర్తనలు నామ స్మరణతో మారుమ్రోగుతూ పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ పూజా కార్యక్రమంలో బిజేపి రాష్ట్ర కార్యవర్గ సబ్యుడు కరణం ప్రహ్లాద్‌రావు,అయ్యప్ప సేవా సమితి గురుస్వాములు ఈశ్వరయ్య,సతీష్‌కుమార్,మాలె రాములు,పంతుల శ్రీశైలం,బండని అంజనేయులు, చందు,శివకుమార్‌గౌడ్, గణేష్,వెంకటయ్య శర్మ,మోర శ్రీనివాస్,రాంచంద్రయ్య,బండని గోపాల్,నవీన్,బాలయ్య గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి,శేఖర్,సాయి కుమార్ గౌడ్ అయ్యప్ప స్వాములు,ఆయా గ్రామాల సర్పంచులు,ప్రజా ప్రతినిదులు,అదికారులు,అయ్యప్ప భక్తులు పెద్ద సంఖ్యలో హజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## మండలంలో ఎంపిడివో విజయలక్ష్మి సుడిగాలి పర్యటన

**యాచారం, నవంబర్ 19 ప్రభాతవార్త**
మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఎంపీడీవో విజయలక్ష్మి శనివారం పర్యటించి పలు అభివృద్ధి పనులను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పల్లె ప్రకృతి వనాలను సందర్శించి మొక్కల పెంపకం తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలను ఆమె పర్యటించి అక్కడ విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం, విద్యభోదనలు సజావుగా సాగుతున్నాయని విద్యార్థులు తెలపడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఈజీఎస్ టెక్నికల్ ఇంజనీర్ శివశంకర్‌రెడ్డి, గ్రామ కార్యదర్శి లత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.